

# ఎల్లో సింగం

YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి



సంపుటి: 1 | సంచిక: 329 | పేజీలు 22 | వేల 4/- | శుక్రవారం 14 నవంబర్ 2025


# సుస్థిర అభివృద్ధి వైపు ఏపీ

*“పెట్టుబడులు, ఇన్నోవేషన్, గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ.. ఈ నాలుగు దిక్కుల దిశగా పరుగులు తీస్తున్న రాష్ట్రం ఇప్పుడు అభివృద్ధి కొత్త పునరాగమనం చూస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విశాఖలో జరిగిన ఇండియా-యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ నుండి తైవాన్, ఇటలీ, స్వీడన్, నార్వే వంటి దేశాల ప్రతినిధులతో కుదిరిన ఒప్పందాల వరకూ.. ప్రపంచ పెట్టుబడిదారులు ఏపీ వైపు మళ్లారు. రూ.82,000 కోట్ల రెన్యూ పవర్, రూ.15,000 కోట్ల హీరో ఫ్యూచర్ ఎనర్జీస్, రూ.2,000 కోట్ల కోరమండల్ ప్రాజెక్టులు, గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ మరియు టెక్నాలజీ హబ్‌గా మార్చుతున్నాయి. విశాఖను ఫ్యూచర్ సిటీగా, అమరావతిని క్వాంటం వ్యాలీగా, కర్నూలును డ్రోన్ సిటీగా తీర్చిదిద్దుతూ, ప్రతి ప్రాంతంలో ప్రగతికి పునాది వేస్తోంది ప్రభుత్వం. స్థానిక యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఉపాధి, రైతులకు ఆదాయం – ఈ మార్పు ప్రతి మనిషి జీవితాన్ని తాకుతోంది. “స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్”తో వేగవంతమైన అనుమతులు, పారదర్శక విధానాలతో ప్రపంచ స్థాయి పెట్టుబడులకు దారితీస్తున్న ఏపీ ఇప్పుడు భారత భవిష్యత్తుకు గేట్‌వేగా నిలుస్తోంది.”*

- ప్రపంచ పెట్టుబడులకు నూతన గమ్యం
- ప్రతి రంగంలో దూరదృష్టితో ప్రణాళికలు..
- భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు ఏపీ సిద్ధం
- సులభ అనుమతులు, వేగవంతమైన ప్రక్రియలు
- పెట్టుబడిదారుల కోసం ఏపీ గేట్‌వే
- సౌర, పవన, హైడ్రోజన్ రంగాల్లో ముందంజలో ఏపీ
- పోర్టులు, షిప్ బిల్డింగ్ యూనిట్లకు ప్రాధాన్యం
- ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు



## సదస్సుకు ముందే భారీగా పెట్టుబడులు



- సదస్సుకు ముందే భారీగా పెట్టుబడులు
- ఒక్క రోజులోనే 5 రంగాల్లో 35 ఎంఓయూలు
- రూ. 3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు
- ఇంధన శాఖలోనే రూ. 2.65 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన సంస్థలు
- ఏపీని విడిచి వెళ్లిన కంపెనీలను తిరిగి తెచ్చిన కూటమి ప్రభుత్వం
- పారిశ్రామిక రంగానికి ఏపీ ఇస్తున్న సహకారానికి కంపెనీల నుంచి కితాబులు
- ప్రభుత్వం చేపట్టే అన్నక్యాంటీన్లకు విరాళాలుం
- వేగమే వేదంగా పెట్టుబడుల సాధనకు కృషి: ముఖ్యమంత్రి
- రోజంతా 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు

## ఏపీ భవిష్యత్ దిశ..
## నేడు విశాఖలో విశ్వ భాగస్వామ్య మహాసదస్సు




- ఏపీ అభివృద్ధికి మార్గసూచిగా విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్
- దేశ-విదేశాల నుండి విశాఖకు ప్రభావశీలుల తరలి రాక
- సమ్మిట్‌కు ముందే రూ.3.65 లక్షల కోట్ల భారీ ఎంఓయూలు
- తొలి రోజు డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వర్చువల్ ప్రారంభానికి సీఎం సిద్ధం
- మొదటి రోజే 25 సెషన్లలో కీలక ఆలోచనలు-చర్చలు
- కోవెనర్, కేంద్ర మంత్రులు, గ్లోబల్ ప్రతినిధుల పాల్గొనిక
- ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా రెండు రోజుల సదస్సు ప్రారంభం

## రాష్ట్రానికి తిరిగి వస్తున్న భారీ పెట్టుబడులు

- రెన్యూ పవర్ చైర్మన్ సుమంత్ సిన్హాతో సీఎం చంద్రబాబు భేటీ
- రూ.82,000 కోట్లతో రాష్ట్రంలో 'రెన్యూ పవర్' ప్రాజెక్టులు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు




విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సులో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రసంగించారు. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ డాక్యుమెంట్‌ను నీతిఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యంతో కలిసి విడుదల చేశారు. ఈ సదస్సులో పలువురు మంత్రులు పాల్గొన్నారు.

# ఏపీ భవిష్యత్ దిశ..

# నేడు విశాఖలో విశ్వ భాగస్వామ్య మహాసదస్సు

- ఏపీ అభివృద్ధికి మార్గసూచిగా విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్
- దేశ-విదేశాల నుండి విశాఖకు ప్రభావశీలుల తరలి రాక
- సమ్మిట్ కు ముందే రూ.3.65 లక్షల కోట్ల భారీ ఎంఓయూలు
- తొలి రోజు డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వర్చువల్ ప్రారంభానికి సీఎం సిద్ధం
- మొదటి రోజే 25 సెషన్లలో కీలక ఆలోచనలు-చర్చలు
- కోవెనర్, కేంద్ర మంత్రులు, గ్లోబల్ ప్రతినిధుల పాల్గొనిక
- ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా రెండు రోజుల సదస్సు ప్రారంభం







**విశాఖపట్నం, నవంబర్ 13(ఎల్లో సింగం):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న రెండు రోజుల భాగస్వామ్య సదస్సుకు విశాఖ నగరం సిద్ధమైంది. రాష్ట్రాభివృద్ధికి ఈ రెండు రోజుల సదస్సు కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. సుమారు రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఎంఓయూలు కుదుర్చుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దేశ, విదేశాలకు చెందిన ప్రముఖుల ఈ రెండు రోజుల సదస్సుకు హాజరు కానున్నారు. ఇక పలువురు కేంద్ర మంత్రులు ఈ సదస్సులో భాగస్వామ్యం కానున్నారు. అలాగే వివిధ దేశాలకు చెందిన మంత్రులు, ప్రభుత్వ ప్రతినిధులు, ప్రముఖ సంస్థలకు చెందిన ఛైర్మన్లు, ప్రతినిధులు ఈ సదస్సుకు రానున్నారు. 50కు పైగా దేశాల నుంచి 3000 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం కన్పిస్తోంది. వివిధ దేశాల్లోని ప్రముఖ కంపెనీలకు చెందిన CXOలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానాలు పంపింది. యూకే, యూఏఈ, సౌదీ ఆరేబియా, రష్యా, బెహ్రెయిన్, ఖతార్, న్యూజిలాండ్, సింగపూర్ సహా మరికొన్ని దేశాలకు చెందిన మంత్రులు, ప్రభుత్వ ప్రతినిధులు భాగస్వామ్య సదస్సులో పాల్గొనే అవకాశం ఉంది. ఇక ఆసియా, యూరప్, నార్త్ అమెరికా, సౌత్ అమెరికా, ఆఫ్రికా, ఓషేనియా వంటి ప్రాంతాలకు చెందిన వివిధ విదేశీ సంస్థల ప్రతినిధులు పార్టనర్ షిప్ సమ్మిట్‌కు హాజరవుతారని అధికారులు చెబుతున్నారు. రెండు రోజుల భాగస్వామ్య సదస్సులో మొత్తంగా 45కు పైగా సెషన్స్ నిర్వహించేలా ప్రణాళికను సిద్ధం చేశారు. తొలి రోజున సుమారు 25 సెషన్స్ జరగనున్నాయి. ఒకే సమయంలో నాలుగు సెషన్స్ నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. ఇక విశాఖలోని రెండు రోజుల భాగస్వామ్య సదస్సుపై ఉన్న అంచనాలకు అనుగుణంగానే ముందు రోజే ఏకంగా రూ. 3.65 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలను ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. దీంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించే విధంగా రెండు రోజుల భాగస్వామ్య సదస్సు ఉండబోతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే సదస్సుకు పలువురు పారిశ్రామిక వేత్తలు ప్రతిపాదనలతో హాజరు కానున్నారు.

**ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా...**

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా శుక్రవారం ఉదయం 9.15 గంటలకు రెండు రోజుల భాగస్వామ్య సదస్సు ప్రారంభం కానుంది. మొత్తంగా ఏడు అంశాలపై రెండు రోజుల భాగస్వామ్య సదస్సులో కీలక చర్చలు జరగనున్నాయి. ట్రేడ్, ఫ్యూచర్ ఆఫ్ ఇండస్ట్రీయలైజేషన్, సస్టెయినబులిటీ అండ్ క్లైమెట్ యాక్షన్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్, గ్రోత్, జియో ఎకనమిక్ ఫ్రేమ్ వర్క్, ఇంక్లూజన్ వంటి అంశాలపై సదస్సులో వివిధ స్థాయిల్లో చర్చలు జరపనున్నారు. ఆయా అంశాలపై చర్చలు జరుపుతూనే... వివిధ పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా నిర్వహించే వరుస భేటీల్లో రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ముఖ్యమంత్రి ఆయా సంస్థల ప్రతినిధులకు వివరించనున్నారు. అలాగే ఈ సదస్సు వేదికగానే వివిధ వివిధ కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రభుత్వం చేపట్టనుంది.


**విజయవాడ నుంచి సింగపూర్ కు నేరుగా విమాన సర్వీసులపై ఎంఓయూ**

శుక్రవారం 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిధులు దీనికి హాజరు కానున్నారు. ఇక సదస్సు ప్రారంభోత్సవం ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలను వర్చువల్ గా ప్రారంభిస్తారు. ఈ ప్రారంభోత్సవానికి మంత్రి నారా లోకేష్, సలహదారులు సతీష్ రెడ్డి, సోమనాధన్ వంటి వారు హజరు కానున్నారు. ఆ తర్వాత జపాన్ అంబాసిడర్ ఓనో కెలిచీతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. మధ్యాహ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫీషియల్ ఇంటిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. ఆ తర్వాత బీపీసీఎల్, గోయెంకా, ఎస్బీఎఫ్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో ముఖ్యమంత్రి వేర్వేరుగా భేటీ కానున్నారు. అనంతరం సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హజరు కానున్నారు.

**వేర్వేరు భేటీలు... వరుస సమావేశాలు**

ఇక భాగస్వామ్య సదస్సు ప్రారంభానికి ముందు ఉపరాష్ట్రపతికి సీఎం చంద్రబాబు అల్పాహారం విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో మంత్రి నారా లోకేష్ సహా వివిధ మంత్రులు పాల్గొనున్నారు. ఆ తర్వాత ప్లీనరీ హాల్లో జరగనున్న సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి లోకేష్ హజరు కానున్నారు. వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులతో లోకేష్ వేర్వేరుగా వరుసగా భేటీలు నిర్వహించనున్నారు. యాక్షన్ టెసా, బ్లూ జెట్ హెల్త్ కేర్, జేమ్స్ కూక్ యూనివర్సిటీ, డిక్సన్ టెక్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో మంత్రి లోకేష్ కీలక చర్చలు జరపనున్నారు. అనంతరం ఇన్వెస్టర్స్ ప్రాస్పెక్టివ్ ఆన్ గ్రోత్, ఆపర్చునిటీ అండ్ ఎనేబుల్మెంట్ అనే అంశంపై జరిగే సెషన్లో లోకేష్ పాల్గొననున్నారు. ఆ తర్వాత సింగపూర్ దేశానికి చెందిన నేషనల్ సెక్యూర్టీ మంత్రి షణ్ముగం, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో విడివిడిగా భేటీ కానున్నారు మంత్రి లోకేష్. ఆ తర్వాత విజయవాడ నుంచి సింగపూర్ విమాన సర్వీసులపై రాష్ట్ర ప్రభుత్వం-సింగపూర్ ప్రతినిధి బృందంతో చేసుకోనున్న ఒప్పంద కార్యక్రమానికి లోకేష్ హజరు కానున్నారు. ఆ తర్వాత మళ్లీ వివిధ పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు నిర్వహించనున్నారు. ఎస్.ఏ.ఈ.ఎల్ ఇండస్ట్రీస్, సిలికాన్ జెన్ ఫ్యాబ్ ల్యాబ్, భారత్ బయోటెక్, కిర్లోస్కార్ గ్రూప్ వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులతో సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. ఆ తర్వాత టూటైర్ సిటీల్లో ఐటీ, జీసీసీల విస్తరణపై జరిగే సమావేశానికి మంత్రి లోకేష్ హజరు కానున్నారు. ఇదే తరహాలో వివిధ శాఖలకు చెందిన మంత్రులు కూడా వారి వారి శాఖలకు చెందిన సదస్సులు, సెషన్లల్లో పాల్గొనున్నారు. తొలి రోజు సదస్సు అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.







# 17 నెలలు..

# రూ.20 లక్షల కోట్లు

- గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా విశాఖ రూపాంతరం
- పోర్ట్ ఆధారిత అభివృద్ధిపై ఫోకస్
- వీఈఆర్ 2040 మాస్టర్ ప్లాన్ రూపకల్పన సదస్సులో సీఎం చంద్రబాబు
- విశాఖ ఎకనమిక్ రీజియన్ డాక్యుమెంట్ విడుదల చేసిన సీఎం, నీతి ఆయోగ సీఈఓ సుబ్రమణ్యం



**విశాఖపట్నం, నవంబర్ 13(ఎల్లో సింగం):** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు.. పెట్టుబడులను తెచ్చేలా పూర్తి స్థాయిలో దృష్టి సారించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడ్డ 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలుగుతున్నామని సీఎం చెప్పారు. పెట్టుబడుల సదస్సుకు ముందు రోజైన గురువారం నిర్వహించిన విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సుకు సీఎం హాజరయ్యారు. గ్లోబల్ ఎకనమిక్ హబ్ గా విశాఖ రీజియన్ అభివృద్ధి చేసేలా రూపొందిస్తున్న ప్రణాళికపై చర్చించారు. అలాగే విశాఖ ఎకనామిక్ రీజియన్ 2040 మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై దృష్టి సారించాలని చెప్పారు. ఈ సదస్సు వేదికగా విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి, నీతిఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..”విశాఖను మోస్ట్ లివబుల్ సిటిగా తీర్చిదిద్దుతున్నాం. ప్రధాని మోదీ ఏపీ అభివృద్ధికి సహకరిస్తున్నారు. 2038కి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. 2047కు భారత దేశం అగ్రస్థానంలోకి రావటాన్ని ఎవరూ ఆపలేరు. రాష్ట్ర అభివృద్ధి కోసమే ఓ విజన్ తయారు చేసుకుని అమలు చేస్తున్నాం. దేశంలోని నాలుగు నగరాలకు విజన్ తయారు చేయాలని కేంద్రం నిర్దేశించింది. ముంబై, వారణాసి, సూరత్, విశాఖ వంటి నగరాల అభివృద్ధికి విజన్ రూపొందించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు ప్రస్తుతం రూపొందించుకున్న ఈ విజన్ అమలు చేయాలని నిర్ణయించింది. అక్షర క్రమంలో, అభివృద్ధి పోటీలో ఏపీనే ఎప్పుడూ ముందుంటుంది. సాగర తీరాన ఉన్న విశాఖ నగరం దేశంలోనే అత్యంత సుందరమైన ప్రాంతం.”అని ముఖ్యమంత్రి చెప్పారు.

### వాళ్లు పాడు చేశారు... మేం బాగు చేస్తున్నాం

“గత పాలకులు రాష్ట్రాన్ని, దాని అభివృద్ధిని సర్వనాశనం చేశారు. అందుకే కూటమిగా ప్రజల మద్దతుతో పునర్నిర్మాణం చేస్తున్నాం. రూ.3.65 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కంటే ముందే కుదుర్చుకున్నాం. రెండు రోజుల సదస్సులో మరిన్ని పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకోబోతున్నాం. 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20 లక్షల



కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చే పరిస్థితికి ప్రస్తుతానికి ఏపీ చేరింది. గూగుల్ డేటా సెంటర్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో వస్తోంది. అనకాపల్లిలో దాదాపు రూ.1 లక్ష కోట్లతో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మించబోతోంది. 9 జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్ ఆర్థిక శక్తిగా ఏపీని నిర్దేశించే ఓ మోడల్. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. విశాఖపట్నం ఇండస్ట్రియల్ రీజియన్ మాస్టర్ ప్లాన్-2040కు రూపకల్పన చేశాం. తూర్పుతీరంలో వీఈఆర్ దేశ ఆర్థిక ప్రగతికి గేట్ వే. అన్ని వనరులు ఉన్న 9 జిల్లాలతో విశాఖ ఎకనామిక్ రీజియన్ ఏర్పాటైంది. విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీకి ఛైర్మన్ హోదాలో నేనే స్వయంగా అభివృద్ధిని పర్యవేక్షిస్తాను. అలాగే ఈ రీజియన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి సీఈఓగా వ్యవహరిస్తారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో ఏరో సిటీని అభివృద్ధి చేస్తాం. ఇదే ప్రాంతంలో ఆక్వా సహా ఇతర రంగాలకు చెందిన పరిశ్రమలనూ ఆకర్షిస్తాం. పర్యాటకంతో పాటు హెల్త్ కేర్ రంగంలోనూ విశాఖ ఓ కేంద్రంగా మార్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. పోర్టులు, పారిశ్రామిక కారిడార్‌లు, లాజిస్టిక్స్, నౌకా, రక్షణ పరిశ్రమలు, టూరిజం రంగాలను సమన్వయం చేస్తాం.”అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### పోర్టులే... ఏపీ అభివృద్ధికి హార్ట్

“రాష్ట్రాన్ని పోర్ట్ ఆధారితంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. విశాఖ, గంగవరం, కాకినాడ, రామాయపట్నం పోర్టులను అనుసంధానం చేస్తున్నాం. తూర్పు తీర సముద్ర వాణిజ్యానికి విశాఖను ప్రధాన నోడల్ పాయింట్‌గా అభివృద్ధి చేస్తాం. విశాఖ-శ్రీకాకుళం కారిడార్‌ను నౌకా నిర్మాణ హబ్ గా తీర్చిదిద్దుతాం. సముద్ర ఆధారిత పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నాం. తీర ప్రాంత ఆర్థిక కార్యకలాపాల ద్వారా సుస్థిర జీవనోపాధి అవకాశాలు సృష్టించడం మా ప్రభుత్వ విధానం. స్మార్ట్ లాజిస్టిక్స్, కనెక్టివిటీపై ప్రధానంగా దృష్టి పెట్టాం. విశాఖ-కాకినాడ-రాజమండ్రి హైవే, రైల్వే లైన్లను మెరుగుపరుస్తాం. ఎయిర్ కార్గో, ఇండస్ట్రియల్ పార్కులు, ఎక్స్‌పోర్ట్ హబ్‌లను ఒకే ఎకోసిస్టమ్ కిందకు తీసుకువస్తాం. స్కిల్ విశాఖ ఇనిషియేటివ్ ద్వారా 1 లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. మారిటైమ్, నావల్ సిస్టమ్ క్లస్టర్ రూపకల్పనలో కేంద్ర ప్రభుత్వ, నౌకాదళ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కోసం ప్రయత్నిస్తున్నాం.”అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, డోలా బాల వీరాంజనేయ స్వామి, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్ , అనిత, గుమ్మిడి సంధ్యారాణి, సీఎస్ విజయానంద్ సహా పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## విశాఖ భవిష్యత్ నగరం-బెస్ట్ టూరిజం డెస్టినేషన్‌గా మార్చేందుకు ప్రణాళికలు

### నౌకాదళ కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం - వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాతో సీఎం చంద్రబాబు

**విశాఖపట్నం, నవంబర్ 13(ఎల్లో సింగం):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈస్ట్రన్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ ఛీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని సంజయ్ భల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్యమంత్రి వివరించారు. రక్షణ వ్యవస్థలో కీలకమైన భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు సీఎం తెలిపారు. తూర్పు నావికా దళం నిర్వహించే ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విశాఖ అనేక అవకాశాలకు, ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కాబోతుందని అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని... దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, నావీ కలసి పనిచేయాలని అన్నారు.

విశాఖ నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా కానుందని... ఇదే సమయంలో విశాఖను అత్యుత్తమ టూరిజం సెంటర్‌గా కూడా తీర్చిదిద్దేలా ప్రణాళికలు



అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి తూర్పు నావికాదళం సహకారాన్ని అందించాలని సీఎం కోరారు. నావీ అంటే కేవలం ఫైటింగ్ ఫోర్స్ మాత్రమే కాదని... నావికా దళ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

నావీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ



రంగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఏపీలో రక్షణ రంగంలో చేరేందుకు యువత చూపుతున్న ఆసక్తి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నావీ చేపట్టే వివిధ ప్రాజెక్టులకు, కార్యకలాపాలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని సిఎం చంద్రబాబు వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు తెలిపారు.




# సుస్థిర అభివృద్ధి వైపు ఏపీ

## - ప్రపంచ పెట్టుబడులకు నూతన గమ్యం

- ప్రతి రంగంలో దూరదృష్టితో ప్రణాళికలు..
- భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు ఏపీ సిద్ధం
- సులభ అనుమతులు, వేగవంతమైన ప్రక్రియలు
- పెట్టుబడిదారుల కోసం ఏపీ గేట్‌వే
- సౌర, పవన, హైడ్రోజన్ రంగాల్లో ముందంజలో ఏపీ
- పోర్టులు, షిప్ బిల్డింగ్ యూనిట్లకు ప్రాధాన్యం
- ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు




**విశాఖపట్నం, నవంబర్ 13(ఎల్లో సింగం):**

రాబోయే కాలంలో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఉంటుందో గుర్తించి.. ఆయా రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలను సిద్దం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులు పెట్టడానికి అనువైన ప్రాంతంగా ఉంటుందని వెల్లడించారు. గురువారం విశాఖలో ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సుస్థిరాభివృద్ధిలో భారత్-యూరప్ దేశాల మధ్య సహకార భాగస్వామ్యంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆర్మేనియా ఆర్థిక వ్యవహారాల మంత్రి గివార్గ్ పొపాయాన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, అర్మేనియా తదితర దేశాలకు చెందిన ప్రతినిధులు, భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కళ్యాణి సహా వివిధ కంపెనీలకు చెందిన ఛైర్మన్లు, సీఈఓలు, సీఐఐ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంతోపాటు.. ఇంటరాక్షన్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి వివిధ అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...“విశాఖ అద్భుతమైన సాగర తీర నగరం, మంచి వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయి. అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను విశాఖలోనే ఏర్పాటు చేస్తోంది. సబ్ సీ కేబుల్ కూడా ఈ ప్రాంతం నుంచే ఏర్పాటు అవుతోంది. గతంలో ఐటీని ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహించాం. గూగుల్, ఆడోబ్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థల సీఈఓలుగా భారతీయులే ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణల తర్వాత పరిస్థితులు అన్నీ మారిపోయాయి. జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయి. వాటికి అనుగుణంగా సంపద పెరగాల్సి ఉంది. దీని కోసం ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రకాల పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నాం. కేంద్రం ప్రారంభించిన భారత్ క్వాంటం మిషన్ నుంచి అవకాశాలను అందిపుచ్చుకున్నాం... దేశంలో తొలి క్వాంటం వ్యాలీని ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం. అలాగే డ్రోన్ల వినియోగం... వివిధ రంగాల్లో పని చేసే వారికి... అలాగే డిఫెన్సు రంగంలో ఉన్న వారికి ఉపయోగపడాలి. వీటి తయారీ పెరగాలి. అందుకే ఏపీని డ్రోన్ తయారీకి కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. స్పేస్ అప్లికేషన్లు కూడా రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఏపీలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం.”అని ముఖ్యమంత్రి వివరించారు.

### పోర్టులే మా బలం

“ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ ప్రాధాన్యం కూడా పెరిగింది. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఏపీ బలంగా ఉంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రయత్నిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా భూతాపం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టిస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ లాంటి ప్రకృతి విపత్తులతో నగరాలు నీట మునిగే పరిస్థితి ఉత్పన్నం అవుతోంది. 40 సెంటిమీటర్ల వర్షపాతం ఒకే చోట పడుతోంది. గ్లోబల్ వార్మింగ్ వల్లే ఈ ఉత్పాతాలు సంభవిస్తున్నాయి. అందుకే మనం అంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలి. ప్రస్తుతం సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ పనిచేస్తోంది. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుంది. ఏపీకి వస్తున్న డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీని సరఫరా చేస్తాం. మనం అంతా కలిసి మానవాళి సంక్షేమానికి పనిచేద్దాం. అలాగే పోర్టు రవాణా రంగంలో ఏపీలో అవకాశాలు ఉన్నాయి. పెద్ద ఎత్తున పోర్టులను నిర్మిస్తున్నాం. పోర్టులను వివిధ నెట్వర్క్ లకు అనుసంధానిస్తున్నాం. రైల్వే, ఎయిర్ పోర్టులతో పాటు.. దేశాల్లోని వివిధ ప్రధాన నగరాలకు ఏపీలోని పోర్టులతో అనుసంధానించేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రస్తుతం భారత్ దేశం నౌకా నిర్మాణంలో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉంది. ఈ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం. నౌకా నిర్మాణ రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలి కోరుతున్నాం.”అని సీఎం చెప్పారు.

### ఎస్కార్ట్ ఆఫీసర్లను పెడతాం... పారిశ్రామిక వేత్తలకు ఇబ్బంది లేకుండా చూస్తాం

“స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానాన్ని అమలు చేసి యుద్ధ ప్రాతిపదికన అనుమతులు ఇస్తున్నాం. కేవలం 45 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేసి త్వరితగతిన ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం. గూగుల్ కూడా రెండు మూడు రోజుల్లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించబోతోంది. వారికి కూడా చాలా కొద్ది రోజుల్లోనే అనుమతులిచ్చాం. ప్రోత్సాహకాలు, వేగంగా అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదు. పెట్టుబడులతో ముందుకు వస్తే చాలు ఎస్కార్ట్ ఆఫీసర్‌ను నియమించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సహకరిస్తాం. ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వే గా ఉంటుంది. పారిశ్రామిక ఉత్పత్తులు, విద్య, వైద్యం, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది. ప్రస్తుతం ఆర్గానిక్ ఆహార ఉత్పత్తుల రంగంలోనూ కీలకంగా పని చేస్తున్నాం. ప్రకృతి సేద్యంలో పండించిన అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్ గా మారింది. ఏపీలో ఉన్న అవకాశాలను పరిశీలించి... ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని యూరోప్ దేశాల్లోని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థాయి దేశంగా మారుతుంది, అందులో ఏపీ ముందుంటుంది.”అని ముఖ్యమంత్రి వెల్లడించారు.



# ఇటలీ రాయబారితో సీఎం చంద్రబాబు భేటీ

## ఇటాలియన్ ఇండస్ట్రీయల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ

**విశాఖపట్నం, నవంబర్ 13(ఎల్లో సింగం):**

ఆంధ్రప్రదేశ్ ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని %జ××% భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు. కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రి-ఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీ-ఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రీయల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబు-ఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి.



# రాష్ట్రానికి తిరిగి వస్తున్న భారీ పెట్టుబడులు

- రెన్యూ పవర్ ఛైర్మన్ సుమంత్ సిన్హాతో సీఎం చంద్రబాబు భేటీ
- రూ.82,000 కోట్లతో రాష్ట్రంలో 'రెన్యూ పవర్' ప్రాజెక్టులు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు



**విశాఖపట్నం, నవంబర్ 13(ఎల్లో సింగం):** గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు భారీ పెట్టుబడులతో తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి. విశాఖలో 14, 15 తేదీల్లో జరిగే 30వ సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థ రెన్యూ పవర్ రాష్ట్రంలో రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూ పవర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం రెన్యూ పవర్ చైర్మన్, సీఈవో సుమంత్ సిన్హాతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీ ముందంజలో ఉందని, పర్యావరణ పరిరక్షణతో పాటు... వినియోగదారులకు విద్యుత్‌ను తక్కువ ధరకు అందించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో అత్యుత్తమ విధానాలు అనుసరిస్తోందని, వేగవంతమైన అనుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా సుమంత్ సిన్హా కొనియాడారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తున్న నేపథ్యంలో భారీగా తలెత్తే విద్యుత్ డిమాండ్ తీర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సుమంత్ వెల్లడించారు.

### ముందే ప్రకటించిన మంత్రి లోకేష్

మంత్రి లోకేష్ బుధవారం ఎక్స్‌లో



ప్రకటించినట్లుగానే ఇంధన రంగంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూ పవర్ సంస్థ తిరిగి కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలు కుదుర్చుకుంది. గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్... మొత్తంగా రూ.82,000 కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనుంది. ఒప్పందంలో భాగంగా 6 గిగావాట్ల ఇంగాట్-వేఫర్ ప్లాంట్, 2 గిగావాట్ల పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సామర్థ్యం, 5 గిగావాట్ల విండ్-సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్రంలోని యువతకు దక్కనున్నాయి. రెన్యూ పవర్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో భారతదేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఒకటైన 2.8 గిగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో 1.8 గిగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్ ఉంది. అలాగే 2 గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తుంది.

### రైతులతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు యోచన

మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, బీడు భూముల్లో రైతులు స్వయంగా సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఎంతమేర లాభదాయకంగా ఉంటుంది..., ఎకరానికి ఎంత ఆదాయం వస్తుందనే దానిపైనా రెన్యూ పవర్ చైర్మన్ సుమంత్ సిన్హాతో ముఖ్యమంత్రి చర్చించారు. అలాగే సోలార్ ప్యానెల్స్ ధరలు అధికంగా ఉన్నందున వాటి తయారీ యూనిట్లు రాష్ట్రంలో పెద్దఎత్తున నెలకొల్పేందుకు ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో తైవాన్ బృందం భేటీ

- పరిశ్రమలు స్థాపనకు సీఎం సమక్షంలో తైవాన్ ప్రతినిధి బృందంతో ఎంవోయూలు
- పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు తైవాన్ కంపెనీల ఆసక్తి
- రాష్ట్ర ప్రభుత్వ సహకారం బాగుందని కొనియాడిన తైవాన్ ప్రతినిధి బృందం



**విశాఖపట్నం, నవంబర్ 13(ఎల్లో సింగం):** తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి సీఎం తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా భారత్ లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి మునిన్ చెన్ నేతృతంలోని తైవాన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని సీఎం తైవాన్ బృందానికి వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని సీఎం తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో - తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ముఖ్యమంత్రికి తెలిపింది. పాద రక్షల తయారీ కంపెనీ పౌ చెన్ గ్రూప్ ఫుట్ వేర్ యూనిట్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సార్లను ఉత్పత్తి చేసేందుకు తైవాన్ కు చెందిన క్రియేటివ్ సెన్సార్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించేందుకు సహకరించాలని కోరింది. ఓర్వకల్లు సమీపంలోనే ఇ-జౌల్ ఇండియా జాయింట్ వెంచర్ సంస్థ అడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చింది. 2.2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థ్యంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, కాథోడ్ యాక్టివ్ మెటిరియల్ తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్టు సంస్థ ప్రతిపాదించింది. వీటికి సంబంధించి సీఎం చంద్రబాబు సమక్షంలో తైవాన్ కంపెనీల ప్రతినిధులు- ఈడీబీ ఒప్పందాలు చేసుకున్నారు. తైవాన్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుకు భూములు కేటాయిస్తామని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక పార్కులకు వివిధ రహదారులను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ, తమిళనాడు రీజియన్లను కలుపుతూ ఈ రహదారి మార్గాలు ఉన్నాయని తైవాన్ ప్రతినిధులకు వివరించారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్ పాలసీలో భాగంగా ప్రోత్సాహకాలకు సంబంధించిన నిర్ణయాలు త్వరలోనే కేంద్రం విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. తైవాన్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని తయారు చేసేందుకు సిద్ధమని సీఎం వెల్లడించారు. తైవాన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కూడా ఏపీలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఏపీలో పరిశ్రమలు, పెట్టుబడులకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వ సహకారం బాగుందని తైవాన్ బృందం కొనియాడింది.



# 4 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి హీరో గ్రూప్ ఎంఓయూ

- **రూ.15వేల కోట్ల పెట్టుబడితో ముందుకు వచ్చిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్**
- **అనకాపల్లి జిల్లాలో టాయ్ పార్క్ ఏర్పాటు చేయనున్న పాల్స్ ప్లష్ సంస్థ**
- **రామాయపట్నం పోర్టు వద్ద ఫర్నిచర్ క్లస్టర్ సిటీకి స్వీడన్‌కు చెందిన జూల్ గ్రూప్ ఆసక్తి**





**విశాఖపట్నం, నవంబర్ 13(ఎల్లో సింగం):**
4 గిగావాట్ల పునరుద్పాతక విద్యుత్ రంగంలో పెట్టుబడులకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రూ.15 వేల కోట్ల వ్యయంతో అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ముందుకు వచ్చింది. ఆ సంస్థ సీఎండీ రాహుల్ ముంజాల్ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. సీఎం సమక్షంలో ఈ పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ –ఈడీబీ ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సీఎండీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ ఎనర్జీ, హైబ్రీడ్ సొల్యూషన్స్ రంగాల్లోనూ పెట్టుబడులతో ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. డెడికేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ పార్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరోవైపు రామాయపట్నం వద్ద అత్యాధునిక ఫర్నిచర్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు స్వీడన్ కు చెందిన జూల్ గ్రూప్ ముందుకు వచ్చింది.

ఆ సంస్థ ఫౌండర్ సీఈఓ టామ్ ఓలాండర్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. రూ.300 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనున్నామని జూల్ సంస్థ తెలిపింది. నార్వే, స్వీడన్ల నుంచి భారీ దుంగలను దిగుమతి చేసుకుని డోర్లు, విండోలు లాంటి ఉత్పత్తులతో పాటు ప్రీ ఫ్రాబికేషన్ విధానంలో ఇళ్లను కూడా రూపొందిస్తామని జూల్ సీఈఓ టామ్ ఓలాండర్ సీఎం చంద్రబాబుకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రామాయపట్నం పోర్టు సమీపంలో 500 ఎకరాల్లో ఫర్నిచర్ క్లస్టర్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అమరావతి నగరంతో పాటు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని సీఎం వెల్లడించారు. అనంతరం ప్రముఖ ఆటబొమ్మల తయారీ సంస్థ పాల్స్ ప్లష్ టాయ్స్ సంస్థ అధ్యక్షుడు అజయ్ సిన్హా ముఖ్యమంత్రిని కలిసి అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద టాయ్ పార్క్ ఏర్పాటుపై చర్చించారు. చైనా తరహాలో ఆట బొమ్మల తయారీకి సంబంధించిన ఎకోసిస్టంను తయారు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం బొమ్మల తయారీలో స్థానికంగా ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలని సీఎం ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు.

# ఎరువుల ప్రాజెక్ట్‌కు కోరమండల్ సిద్ధం

- **రూ.2,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధత**
- **అన్నా క్యాంటీన్లకు బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ రూ.1 కోటి విరాళం**
- **ముఖ్యమంత్రి చంద్రబాబుతో వివిధ సంస్థల ప్రతినిధుల భేటీలు**





**విశాఖపట్నం, నవంబర్ 13(ఎల్లో సింగం):**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖలో వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని పెట్టుబడులకున్న అవకాశాలను వివరించడంతోపాటు.. పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నారు. అలాగే ప్రతిపాదనలతో వచ్చిన వారితో ఈడీబీతో ఎంఓయూలు కుదుర్చుకోవాల్సిందిగా సూచిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ఎరువులు, అగ్రి–ఇన్‌పుట్ సంస్థ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎరువుల తయారీ విస్తరణ, గ్రీన్ అమోనియా, అగ్రిటెక్ ప్రాజెక్టులపై ఆ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. మురుగప్ప గ్రూప్‌కు చెందిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థకు ఇప్పటికే విశాఖపట్నం, కాకినాడలో ఎరువుల ఉత్పత్తి యూనిట్లు ఉన్నాయి. దీనికి కొనసాగింపుగా మరో రూ.2,000 కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో ఎరువుల తయారీ కేంద్రాన్ని నెలకొల్పేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. గ్రీన్ అమోనియా – గ్రీన్ హైడ్రోజన్ తయారీ, ఎరువుల ఉత్పత్తి యూనిట్ విస్తరణ సహా ఇంకొన్ని ప్రాజెక్టులపై కోరమండల్ సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. మరోవైపు ప్రముఖ ఫర్నిచర్ సంస్థ బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ ఛైర్మన్ ఎన్‌కే అగర్వాల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. కలప ఆధారిత ఇంజినీర్డ్ ప్యానెల్ తయారీ యూనిట్ ఏర్పాటుపై చర్చించారు. అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్నా క్యాంటిన్ల నిర్వహణకు ఎన్‌కే అగర్వాల్ రూ.1 కోటి విరాళాన్ని ముఖ్యమంత్రికి అందించారు.

# తూర్పు తీరంలో మెరిసే మణిహారం విశాఖ

- **స్వర్ణాంధ్ర వైపు విశాఖ అడుగులు**
- **గ్లోబల్ ఎకనామిక్ హబ్ దిశగా ప్రగతి!**
- **విశాఖ అభివృద్ధి వేగం - ప్రపంచాన్ని ఆకర్షించే ఆర్థిక అస్తమానం**
- **విశాఖ విజన్ 2047.. సుస్థిర అభివృద్ధికి కొత్త నిర్వచనం**
- **విశాఖ రైజ్.. తూర్పు తీరాన్ని మార్చుతున్న గ్లోబల్ మిషన్**
- **మంత్రి నారాయణ**

**విశాఖ, నవంబర్ 13(ఎల్లో సింగం):**
విశాఖ తూర్పు తీరంలో మెరిసే మణిహారం.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి యాత్రకు నూతన దిశ చూపిస్తోందని అని మంత్రి నారాయణ అన్నారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సులో సీఎం చంద్రబాబు తో పాటు పాల్గొన్న మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ, ఈ ప్రాంతాన్ని గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "విశాఖ ఓ మణిహారం... దీన్ని ప్రపంచ స్థాయిలో ప్రకాశించే ఆర్థిక కేంద్రంగా మార్చుతాం" అని మంత్రి నారాయణ హైలైట్ చేశారు. స్వర్ణాంధ్ర 2047 మిషన్ లో భాగంగా సమీకృత, సుస్థిర అభివృద్ధి, ఆధునిక సాంకేతికతతో కూడిన సుపరిపాలనను అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. 2029 నాటికి రాష్ట్రాన్ని 135 బిలియన్ డాలర్ల ఎకనామీగా, 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా తీసుకెళ్తున్నామని నారాయణ వెల్లడించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో 15 మాస్టర్ ప్లాన్ క్లస్టర్లు, పరిశ్రమలు, సాంకేతిక హబ్‌లు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. 77 కిలోమీటర్ల మెట్రో రైల్, 4,000 గ్రీన్ ఈవీ బస్సులు, ఇంటెలిజెంట్ గవర్నెన్స్‌తో అర్బన్ మొబిలిటీని పునర్నిర్వచిస్తూ పర్యావరణ హిత పట్టణ పాలనకు రూపురేఖలు సిద్ధమవుతున్నాయి. జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, ఇతర విభాగాల సమన్వయంతో విశాఖను సుస్థిర పట్టణాభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దే ప్రయత్నాలు వేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే గూగుల్ డేటా సెంటర్, ఐటీ కేంద్రాలు విశాఖలో కొత్త అభివృద్ధి అల్లికలు నేస్తున్నాయి. పరిశ్రమలు, సాంకేతికత, వాణిజ్యం కలిసిన ఆర్థిక మహానగరంగా విశాఖ రూపుదిద్దుకుంటోంది. "విశాఖ అభివృద్ధి ప్రయాణం ప్రారంభమైంది... ఇది స్వర్ణాంధ్ర విజన్ 2047 మరియు వికసిత్ భారత్ లక్ష్యాలలో కీలకంగా మారబోతోంది," అని మంత్రి నారాయణ నమ్మకంగా అన్నారు. ఈ తీర నగరం త్వరలోనే గ్లోబల్ మ్యాప్‌పై మెరిసే 'ఇకానమిక్ జెమ్'గా అవతరించనుంది – విశాఖ, భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్ యొక్క గర్వకారణంగా నిలవనుంది!



# సదస్సుకు ముందే భారీగా పెట్టుబడులు

- ఒక్క రోజులోనే 5 రంగాల్లో 35 ఎంఓయూలు
- రూ. 3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు
- ఇంధన శాఖలోనే రూ. 2.65 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన సంస్థలు
- ఏపీని విడిచి వెళ్లిన కంపెనీలను తిరిగి తెచ్చిన కూటమి ప్రభుత్వం
- పారిశ్రామిక రంగానికి ఏపీ ఇస్తున్న సహకారానికి కంపెనీల నుంచి కితాబులు
- ప్రభుత్వం చేపట్టే అన్నక్యాంటీన్లకు విరాళాలు
- వేగమే వేదంగా పెట్టుబడుల సాధనకు కృషి: సీఎం
- రోజంతా 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం, నవంబర్ 13(ఎల్లో సింగం):** పెట్టుబడులు ఆకర్షించడంలో రాష్ట్రాన్ని నెంబర్ 1 స్థానంలో నిలపడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ మేరకు వేగమే వేదంగా పెట్టుబడుల సాధనకు కృషి చేస్తున్నామని చెప్పారు. విశాఖపట్నంలో పెట్టుబడుల సదస్సుకు ముందు రోజు గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు సుమారు 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన వారితో వరుస భేటీలు నిర్వహించారు. అలాగే తైవాన్, ఇటలీ వంటి దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించారు. ఏయే ప్రాంతంలో ఏయే రంగానికి తాము ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించడంతోపాటు... ఆయా ప్రాంతాల్లో ఉన్న పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఏ విధంగా ఉంది... అక్కడ కనెక్టివిటీ ఏ విధంగా అభివృద్ధి చేశాం అనే విషయాలను వివిధ పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే తైవాన్, ఇటలీ దేశాలకు చెందిన పరిశ్రమలను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చూడాలని ఆ దేశాల రాయబారులను ముఖ్యమంత్రి కోరారు. ఇక వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ముందుకు రావడంతో పాటు... ప్రతిపాదనలతో వచ్చిన కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేలా వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయి. మొత్తంగా 35 ఎంఓయూలను ఒక్క రోజులోనే ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూలు ద్వారా భారీ పెట్టుబడులు రానున్నాయి. భాగస్వామ్య సదస్సు ప్రారంభానికి ముందు రోజే ఏకంగా రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఇలా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన కంపెనీల్లో రెన్యూ పవర్ వంటి ప్రముఖ సంస్థలు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. అప్పటి విధానాలు నచ్చక రాష్ట్రం విడిచి వెళ్లిన సంస్థలను తిరిగి ఏపీకి రప్పించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. రెండు రోజుల పాటు జరిగే భాగస్వామ్య సదస్సులో సుమారుగా రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయనే అంచనాలు ఉన్నాయి. అయితే ఆ సదస్సు కంటే ముందే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లకు రూ.1 కోటి విరాళం చెక్కును బాలాజీ యాక్షన్ బిల్డ్ వేర్ సంస్థ ముఖ్యమంత్రికి అందించింది.

### వనరులున్నాయి... కనెక్టివిటీ ఉంది...

భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస సమావేశాలు నిర్వహించారు. అలాగే ఎంఓయూలు కుదుర్చుకునేందుకు నిర్వహించిన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."సీఐఐ సదస్సుకు ముందుగానే ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం చాలా సంతోషకరం. పెట్టుబడులకు ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తలకు ధన్యవాదాలు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీలో పరిశ్రమలు స్థాపించడానికి వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. దేశం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆ వేగంలో మనం ముందుడాలి. పెట్టుబడులు సాధించాలి. రాష్ట్రాన్ని పెట్టుబడుల్లో ముందుంచాలి అనేది ప్రభుత్వ ప్రయత్నం. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం రూపొందించిన ఎనర్జీ పాలసీ మంచి ఫలితాలను ఇస్తోంది. అందుకే ఇంధన రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ఏపీకి 1000 కి.మీ మేర సముద్ర తీరం ఉంది. పోర్టులు, రోడ్లు, రైలు మార్గం వంటి వాటి ద్వారా లాజిస్టిక్స్ రంగానికి ఏపీ కేంద్ర బిందువుగా మారుతుంది. రాష్ట్రంలో అన్ని రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది... దీన్ని వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. హార్టికల్చర్, అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అవకాశాలు ఉన్నాయి. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ వంటి వాటిని ఏర్పాటు చేసుకుంటున్నాం. రాష్ట్రంలో పెద్ద ఎత్తున మినరల్ వెల్త్ ఉంది. వీటి విలువను మరింత పెంచగలిగే పరిశ్రమలు తెస్తున్నాం. ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఆలోచనలతో వచ్చే వారికి అవకాశాలు కల్పిస్తాం. ఒప్పందం చేసుకున్న ప్రతి సంస్థకు భూములు కేటాయిస్తున్నాం. పారిశ్రామిక వేత్తలు వేగంగా పనులు గ్రౌండ్ చేయడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో వెళ్తున్నాం. మా ప్రభుత్వం నుంచి అనుమతులు సహా ఏ విషయంలోనూ జాప్యం ఉండదు"అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### పెట్టుబడుల వెల్లువ... ఉద్యోగాల కల్పన...

శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు పెట్టుబడుల సదస్సు ప్రారంభం అవుతుంటే... దాని కంటే ముందు రోజే వివిధ పరిశ్రమలు భారీ ఎత్తున పెట్టుబడులకు సిద్ధమయ్యాయి. రూ.3.65 లక్షల కోట్ల మేర పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. మొత్తంగా 5 రంగాల్లో ఈ పెట్టుబడులు రాగా... ఒక్క ఇంధన రంగం నుంచే రూ.2,64,787 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇంధన శాఖ 7 ఎంఓయూలు కుదుర్చుకుని ఈ పెట్టుబడులను రాబట్టింది. ఇంధన రంగంలో వచ్చిన పెట్టుబడుల ద్వారా 49,400 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక మిగిలిన నాలుగు రంగాల్లో పెట్టుబడులు వచ్చిన విధానం పరిశీలిస్తే... 8 ఒప్పందాల ద్వారా ఏపీ సీఆర్డీఏకు రూ.32,300 కోట్లు, 7800 మందికి ఉద్యోగాలు రానున్నాయి. 4 ఎంఓయూల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రూ.2319 కోట్ల పెట్టుబడి, 8166 మందికి ఉద్యోగాలకు అవకాశం ఉంది. 3 ఒప్పందాల కుదుర్చుకుని ఐ అండ్ ఐ రంగంలో రూ.12,255 కోట్ల పెట్టుబడులు, 1300 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు




వివిధ సంస్థలు ముందుకు వచ్చాయి. మరోవైపు 3 ఎంఓయూల ద్వారా రూ.52,143 కోట్ల పెట్టుబడుల ద్వారా 32,105 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చేలా పరిశ్రమలు-వాణిజ్యం రంగం ఆయా సంస్థల నుంచి హామీ పొందింది.

### కంపెనీల వివరాలివి...

రాష్ట్ర ప్రభుత్వంతో ఏయే కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.. ఎంత మేర పెట్టుబడులు పెట్టనున్నాయి... ఏ మేరకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయనే వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి:

**ఇంధన రంగం...**

- ఏబీసీ క్లీన్‌టెక్ అండ్ ఆక్సిస్ ఎనర్జీ వెంచర్స్ – రూ. 1,10,250 కోట్లు, 13500 మందికి ఉద్యోగాలు
- రీన్యూ పవర్-రూ. 25000 కోట్లు, 10000 మందికి ఉద్యోగాలు
- రీన్యూ ఇ-ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్-రూ. 17000 కోట్లు, 1100 మందికి ఉద్యోగాలు.
- రీన్యూ ప్రైవేట్ లిమిటెడ్-రూ 12500 కోట్లు, 3250 మందికి ఉద్యోగాలు
- నవయుగ ఇంజనీరింగ్-రూ. 23427 కోట్లు, 6300 మందికి ఉద్యోగాలు
- చింతా గ్రీన్ ఎనర్జీ-రూ. 27955 కోట్లు, 6600 మందికి ఉద్యోగాలు
- ఫోర్ స్క్వేర్ గ్రీన్ ఎనర్జీ-రూ. 10205 కోట్లు, 1750 మందికి ఉద్యోగాలు
- ఇండోసోల్-రూ. 23450 కోట్లు, 6900 మందికి ఉద్యోగాలు
- షిర్డీ సాయి-రూ.15000 కోట్లు, 15400 మందికి ఉద్యోగాలు

**పరిశ్రమలు-వాణిజ్య రంగం...**

- రెన్యూ ఫొటో వాల్ టైక్స్-రూ. 5451 కోట్లు, 3600 మందికి ఉద్యోగాలు
- ఇండోసోల్-రూ. 2200 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
- షిర్డీ సాయి-రూ. 5000 కోట్లు, 5000 మందికి ఉద్యోగాలు
- వైజాగ్ ప్రొఫైల్స్ లాజిస్టిక్స్-రూ. 6000 కోట్లు, 5250 మందికి ఉద్యోగాలు
- స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా-రూ. 4650 కోట్లు, 5400 మందికి ఉద్యోగాలు
- విరూపాక్ష ఆర్గానిక్స్-రూ. 1189 కోట్లు, 2000 మందికి ఉద్యోగాలు
- అనంత్ టెక్నాలజీస్-రూ. 1000 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు
- ఏటీఆర్ వేర్ హౌసింగ్-రూ. 1100 కోట్లు, 6200 మందికి ఉద్యోగాలు
- లారస్ ల్యాబ్స్-రూ. 1000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
- మారుతి ఇస్పాత్ అండ్ పైప్స్-రూ. 1000 కోట్లు, 1800 మందికి ఉద్యోగాలు
- ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్-రూ. 1000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
- మల్లాది ఫార్మా-రూ. 353 కోట్లు, 355 మందికి ఉద్యోగాలు
- ఈజౌల్-రూ. 19000 కోట్లు, 1800 మందికి ఉద్యోగాలు
- కోరమండల్-రూ. 2000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
- తైవాన్ ప్రైవేట్ ఇండస్ట్రీయల్ పార్క్స్-రూ. 1200 కోట్లు, 10000 మందికి ఉద్యోగాలు
- జూల్-రూ. 1500 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు

**ఏపీ సీఆర్డీఏ...**

- మణిపాల్ గ్రూప్-రూ. 15000 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు
- బెర్జాయ గ్రూప్-రూ. 8300 కోట్లు
- అమరావతి లైఫ్ సైన్సెస్-రూ. 2000 కోట్లు
- మైసిటీ-రూ. 2000 కోట్లు
- వివెన్స్ గ్రూప్-రూ. 2000 కోట్లు, 5000 మందికి ఉద్యోగాలు
- ఫ్యాషన్ ఎంటర్ ప్రెన్యూయర్ ఫండ్-రూ. 1200 కోట్లు, 1200 మందికి ఉద్యోగాలు
- ఏస్ అర్బన్ డెవలర్స్-రూ. 1800 కోట్లు, 600 మందికి ఉద్యోగాలు

**ఐ అండ్ ఐ...**

- క్రౌన్ ఎల్ఎన్జీ-రూ. 10640 కోట్లు
- ఆర్సీఆర్టీ-రూ. 1615 కోట్లు, 1300 మందికి ఉద్యోగాలు

**ఫుడ్ ప్రాసెసింగ్...**

- ఉమెన్ ఓవా అగ్రో ఫుడ్ పార్క్-రూ. 1440 కోట్లు, 7000 మందికి ఉద్యోగాలు
- ఐటీసీ ఫుడ్స్-రూ. 400 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
- గాడ్రేజ్ అగ్రో వెట్-రూ. 279 కోట్లు, 66 మందికి ఉద్యోగాలు
- బిస్లరీ-రూ. 200 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు

# స్థానిక సంస్థల్లో వంద శాతం విజయం సాధించాలి

**-టిడిపి కార్యకర్తలే పార్టీ కి కొండంత బలం**

**-ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**

**-టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారంలో మంత్రి సవిత**



పెనుకొండ (ఎల్లోసింగం)

పెనుకొండ :టీడీపీ మండల, గ్రామ, వార్డు, బూత్ లెవల్ కమిటీలు సమన్వయంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం స్థానాల్లో పార్టీ మద్దతుదారులు విజయం సాధించేలా కృషి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. పెనుకొండలోని పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని 5 మండలాల పార్టీ అధ్యక్షులు క్లస్టర్, యూనిట్ ,బూత్ , గ్రామ, వార్డు, బూత్ లెవల్ కమిటీల సభ్యులతో జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప తో కలసి ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పార్టీ కార్యాలయం వరకు నాయకులు కార్యకర్తలతో కలసి ర్యాలీగా వెళ్లారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు తాము అండగా ఉంటున్నామని కొందరికి పదవులు వచ్చాయని, మరికొందరికి రానున్న రోజుల్లో వస్తాయన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలుముమ్మరంగా జరుగుతున్నా యన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాల చేపడతామని చెప్పారు. నూతనంగా నియమింప బడ్డ కమిటీ సభ్యులు కార్యకర్తలకు నాయకులు అందుబాటులో ఉండి వారికి న్యాయం చేయాలని సూచించారు.తెలుగుదేశం పార్టీ ప్రజల మనసుల్లో నిలిచిన పార్టీ అని , మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిస్వార్థ నిబద్ధత ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు స్ఫూర్తిదాయక మార్గదర్శకాలు.ఈ విలువలే మన పార్టీ బలం. ప్రతి బూత్ స్థాయిలో మన పసుపు జెండా ఎగురవేయాలని .ఇంచార్జీలుగా నియమితులైన మీ అందరికి ఇది కేవలం బాధ్యత మాత్రమే కాదు ఇది ఒక గౌరవం,అని మీరు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ బలం, ప్రజల విశ్వాసం,ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉండి, వారి సమస్యలు విని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు.ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను సోషల్ మీడియా లో తిట్టుకొట్టాలని తెలియచేసిన మంత్రి సవితమ్మ గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ ,రాష్ట్ర స్థాయి డైరెక్టర్ లు ,నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

**లిపెనుకొండ TTD కళ్యాణ మండప అభివృద్ధికి నిధులు చైర్మన్ బీ.ఆర్. నాయుడుకి కృతజ్ఞతలు**

పెనుకొండ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా టిటిడి చైర్మన్ బీ ఆర్. నాయుడు తీసుకున్న నిర్ణయాలకు మంత్రి సవితమ్మ ధన్యవాదాలు తెలిపారు. పెనుకొండ పట్టణంలోని టిడిపి కళ్యాణ మండపం అభివృద్ధి పనుల కోసం టిటిడి బోర్డు ద్వారా ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఆమె వెల్లడించారు. అదేవిధంగా, పెనుకొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 16 భజన మందిరాల నిర్మాణం కు కూడా మంజూరయ్యని మంత్రి సవితమ్మ తెలిపారు..

## వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు..

**- ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపీ, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ హాజరు....**

మడకశిర :(ఎల్లోసింగం)

మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వచ్చేసిన నాయకులకు గుడిబండ మహిళలు పూర్ణకలశాలతో ఘనస్వాగతం పలికారు. తీన్మార్ వాయిద్యాల నడుమ, గజమాలలతో స్వాగతం పలుకుతూ, ఓ పండుగ వాతావరణంలో నాయకులను స్థానిక కార్యకర్తలు ఆహ్వానించారు. జాతరను తలపించే విధంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. వాల్మీకి మహర్షి స్ఫూర్తితో వాల్మీకి సోదరులంతా సమాజానికి ఆదర్శంగా ఉండాలని నాయకులు సూచించారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని, అవకాశాలన్నింటినీ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంక్షేమం – అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి వాల్మీకి సోదరులు అండగా



నిలవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ, మడకశిర 5 మండలాల సింగిలో విండో అధ్యక్షులు, మండల కన్వీనర్లు, వాల్మీకి సంఘ నాయకులు, వాల్మీకి సోదరులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## ప్రజల సమస్యల విషయంలో రాజీ పడే ప్రశ్నే లేదు

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

చంద్రగిరి (ఎల్లో సింగం):

ముంగిలిపట్టు పంచాయతీ కొంగరవారిపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని .కొంగరవారిపల్లి గ్రామంలో రైల్వే జాగాలో అక్రమ కట్టడాలు చేపట్టారని తప్పుడు ఫిర్యాదు చేసిన ఓ మహిళ.ఓ మహిళ ఫిర్యాదుతో ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు, సిబ్బంది.కొన్ని సంవత్సరాలుగా ప్రజలు నివసిస్తున్న జాగాలో చెట్లను తొలగిస్తున్న రైల్వే అధికారులు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ఘటనా స్థలానికి చేరుకొని పనులను నిలుపుదల చేశారు.కొంగరవారిపల్లి గ్రామ ప్రజలకు అండగా నిలబడి.ఘటన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పులివర్తి నాని.ఈకార్యక్రమంలో రెవెన్యూ శాఖ



అధికారులు,కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుప్పం మండల బిసి సెల్ అధ్యక్షులుగా ఎన్ కొత్తపల్లి విజయ్ కుమార్ నియామకం



కుప్పం, నవంబర్ 13/ఏల్లో సింగం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసిస్సులతో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జి పి ఎస్ మునిరత్నం , పి కే యం ఉడ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు , మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ కుప్పం మండల నాయకులు అందరి సహకారం తో ఈరోజు కుప్పం మండల బిసి సెల్ అధ్యక్షులు గా ఎన్.కొత్తపల్లి పంచాయతీ టీడీపీ యువ నాయకులు ఎం.విజయ్కుమార్ అవకాశం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన స్థానిక నాయకులు ప్రజలు ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలియచేయడం జరిగింది

## విజేతలకు పిఒ అభినందనలు



సీతంపేట నవంబర్13(ఎల్లోసింగం)

జన జాతీయ గౌరవ దివస్కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలో జరిగినరాష్ట్రస్థాయి పోటీల్లో సీతంపేట ఐటిడిఎకుచెందిన బాల, బాలికలు అన్ని విభాగాల్లోఓవరాల్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వీరిని ఐటిడిఎపిఒ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, శ్రీకాకుళంఅసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్అభినందించారు. అదే విధంగా ఐటిడిఎ ఎపిఒ,డిడి, డిప్యూటీ డిఇఒలు కూడా అభినందించారు.కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇన్చార్జ్ జాకబ్, ఇతరపీడీలు, పిఇటిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి




తిరుపతి (ఎల్లో సింగం)

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బ్యూటిషన్ కార్పొరేషన్ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,తిరుపతి మాజీ %MLA% మన్నూరు సుగుణమ్మ

ప్రతి శుక్రవారం తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు నవంబర్ 14 వ తేది శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 01 గంటల వరకు సుగుణమ్మ నివాసం వద్ద ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగును. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు,రేషన్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలి,తిరుపతి నియోజకవర్గతెలుగుదేశం పార్టీ కార్యాలయం

## భీముని పాడు గ్రామంలో టిడిపి పార్టీ నాయకుడు ఆరికట్ల సుంకిరెడ్డి వృతి,,



నంద్యాల జిల్లా,, ఎల్లో సింగం

కోయిలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ అరికట్ల సుంకిరెడ్డి గారి మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. శ్రీ సుంకిరెడ్డిగారు పార్టీకి అందించిన సేవలు ఎనలేనివి. వారి మరణం పార్టీకి తీరని లోటు. సుంకిరెడ్డి గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. దివంగత సుంకిరెడ్డి గారి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున, వ్యక్తిగతంగా, అన్ని విధాలుగా తోడుగా ఉంటానని హామీ ఇస్తున్నాను....

# ప్రమాణస్వీకార మహోత్సవంలో ప్రభుత్వ విప్

## వీరులపాడు మండలంలో మండల/గ్రామ పార్టీ, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు పోలింగ్ బూత్ కన్వీనర్ల ప్రమాణస్వీకారం



**వీరులపాడు ఎల్లో సింగం రిపోర్టార్**

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వీరులపాడు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల/గ్రామ పార్టీ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు మరియు పోలింగ్ బూత్ కన్వీనర్ల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే సౌమ్య తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు ,మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు దేవినేని వెంకటరమణ , దివంగత మాజీ శాసనసభ్యులు తంగిరాల ప్రభాకర్ రావు గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ ం "పేదవాడి చెమట చుక్క నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ", ప్రజల కూడు,గూడు,గుడ్డతో మమేకమై పేదవాడి ఆత్మగౌరవాన్ని కాపాడిన పార్టీగా నిలిచిందని అన్నారు. మహిళలకు సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించిన పార్టీ కూడా తెలుగుదేశమేనని గుర్తు చేశారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ స్థాయిలో చాటి చెప్పిన మహానీయుడు నందమూరి తారక రామారావు అని ఆమె స్మరించారు. ప్రతి కార్యకర్త పార్టీకి వెన్నుముక లాంటివారని, పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు తప్పదని తెలిపారు."పార్టీ పదవి పెద్దది చిన్నది కాదు, దక్కడం గౌరవప్రదమైన విషయం" అని సౌమ్య గారు పేర్కొంటూ, ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలపరిచే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మండల/గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు తెలుగుదేశం మరియు పోలింగ్ బూత్ కన్వీనర్లు, తెదేపా నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# చెర్లోపల్లిలో టీడీపీ నేతకు ఆప్యాయ పరామర్శ

## -సర్జరీ చేయించుకున్న ఇసళ్ల చిన్నయ్యను పరామర్శించిన ఖాదీ చైర్మన్ కె.కె. చౌదరి, ఇతర నాయకులు

**చిట్వేల్, నవంబర్ 13: ఎల్లో సింగం ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె.కె. చౌదరిగురువారం చిట్వేలి మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో పర్యటించారు. ఇటీవల చిన్న సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ సీనియర్ నాయకులు ఇసళ్ల చిన్నయ్య ఆయన ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు

**-ఆరోగ్య పరిస్థితిపై ఆరా**

చైర్మన్ కె.కె. చౌదరి చిన్నయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చిన్నయ్య త్వరగా కోలుకోవాలని, మళ్లీ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. కష్ట సమయాల్లో పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉండడం తమ బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

**-పాల్గొన్న నాయకుల బృందం**

ఈ పరామర్శ కార్యక్రమంలో చైర్మన్ కె.కె. చౌదరి పాటు టీడీపీకి చెందిన భారీ నాయకుల బృందం పాల్గొంది. చిన్నయ్య ధైర్యం చెప్పడానికి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరయ్యారు. పాల్గొన్న వారిలో ముఖ్యంగా:బాలు రామాంజులు (టీడీపీ సీనియర్ నాయకులు)కట్టా లోకేష్ (జిల్లా రైతు అధికార ప్రతినిధి)అనంతయ్య యాదవ్ (మండల ప్రధాన కార్యదర్శి)వెంకటేశ్వర రాజు (మండల ఉపాధ్యక్షులు)బి. రాజశేఖర్ (జిల్లా వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ)బాలకృష్ణ యాదవ్ (జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి)తుంగా నవీన్ (నియోజకవర్గ ఆర్టిఎస్ కోఆర్డినేటర్) శంకర్ రాజు (జడ్పీ హైస్కూల్ ఎస్ఎంఎస్ చైర్మన్) మరియు ముఖ్య నాయకులైన కాకర్ల నాగార్జున, ఓబినేని రంగయ్య యాదవ్, రాయపు చంద్ర మౌళి, సింగన హరి, మదుపురి నరేష్, తుర్రా రెడ్డయ్య, పెద్దిబోయిన చెంచు రత్నం తదితరులు పాల్గొన్నారు. పార్టీ నేతలంతా కలిసి చిన్నయ్య త్వరగా కోలుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.



## కుప్పం నియోజకవర్గ కొత్త కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం

**కుప్పం, నవంబర్ 13/ఏల్లో సింగం**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొత్త కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం కుప్పంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడింది. కుప్పం చెరువుకట్ట నుండి భారీ ర్యాలీగా బయలుదేరిన టిడిపి కార్యకర్తలు పట్టణంలోని నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుప్పం టిడిపి కార్యాలయంలో జరిగిన సభలో కొత్త కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, కో-క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, కో-యూనిట్ ఇన్‌చార్జిలు, గ్రామ పంచాయితీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, కో-బూత్ కన్వీనర్ల చేత ప్రమాణ ప్రతిజ్ఞ చేయించారు. బూత్ కన్వీనర్ నుండి నియోజకవర్గ ఇన్‌చార్జి వరకు మొత్తం 4,500 మందికి పైగా నాయకులు పదవీ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో కుప్పం పట్టణ టిడిపి అధ్యక్షులుగా కాణిపాకం వెంకటేష్, కుప్పం మండల అధ్యక్షులుగా రాజగోపాల్, గుడుపల్లి మండల అధ్యక్షులుగా సుబ్బు, శాంతిపురం మండల అధ్యక్షులుగా నందిగాం ఉదయ్ కుమార్, రామకుప్పం మండల అధ్యక్షులుగా వెంకటరమణ బాధ్యతలు స్వీకరించారు. అలాగే నియోజకవర్గం 11వ క్లస్టర్ ఇన్‌చార్జిగా కన్నన్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనను నమ్మి ఈ కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నంకి, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగం

**సీతంపేట నవంబర్13(ఎల్లోసింగం)**



తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం,బలగమని రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు బిడ్డిక చంద్రరావు వ్యాఖ్యానించారు.టీడీపీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు సీతంపేట మండలంలో క్లస్టర్,యూనిట్ ఇన్చార్జ్,గ్రామ మరియుబూత్ కమిటీల ఏర్పాటు చేసి పండుగ వాతావరణం లా ప్రమాణ స్వీకారమహోత్సవం నిర్వహించాలని కార్యకర్తలను పిల్లుపు నిచ్చారు.సీతంపేట మండలకేంద్రంలో టీడీపీ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం అధ్యక్షన గురువారం కార్యకర్తలతో సమిక్ష నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, క్లస్టర్, యూనిట్ఇన్చార్జ్, గ్రామ మరియు బూత్ కమిటీల ఏర్పాటు కు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడినప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీలోసమచిత స్థానం కల్పించడంలోతెలుగుదేశం ముందుంటుందనితెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలమనివారే నిజమైన సైనికులన్నారు.ఈకార్యక్రమంలో ఎస్టీ అడ్వైజరీ కమిటీ సభ్యులు సవర మాలయ్య జీసీసీ చైర్మన్ కూరంగి రామారావు సీనియర్ నాయకులు సవర సోడంగ్ బిడ్డిక స్వామి నాయుడు భరత్ రాజు మోహన్ సుధ ప్రసాదరావు కృష్ణ ఆనందరావు మన్మధ తదితరు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

### -చిట్వేలి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శిబిరం -

### విద్యార్థులకు పరీక్షలు చేసిన ఆప్తలామిక్ అధికారి




**చిట్వేల్, నవంబర్ 13: ఎల్లో సింగం ప్రతినిధి**

చిట్వేలి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినుల కోసం గురువారం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యుడు డాక్టర్ మహమ్మద్ అన్సారి ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. ఆప్తలామిక్ అధికారి ఓబులేసు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలున్న వారికి తగిన సూచనలు, సలహాలు అందించారు.కంటి చూపులో లోపాలు ఉన్న ఆప్తలామిక్ అధికారి ఓబులేసు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలున్న వారికి తగిన సూచనలు, సలహాలు అందించారు.కంటి చూపులో లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి అవసరమైన చికిత్స లేదా కళ్లద్దాలు అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ తులసి, హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్, హెచ్.పి. యా భాను, ఏ.ఎన్.ఏ. ఫరీదా సహా పలువురు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణ కోసం ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

# కళా ఉత్సవ్ రాష్ట్ర స్థాయి విజేతలను అభినందించిన కలెక్టర్...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్లో సింగం

నవంబర్ 6,7 తేదీలలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో జిల్లా నుండి హాజరైన 26 మంది బృందంలో 8 మంది విద్యార్థిని విద్యార్థులు బహుమతులు సాధించి నందుకు గాను జిల్లా కలెక్టర్ ఆయా విద్యార్థులను అభినందించారు. ఈ ఎనిమిది మంది బృందం ఈ రోజు జిల్లాకలెక్టర్ గారి కార్యాలయంలో కలెక్టర్ గారిని కలిసి రాష్ట్రస్థాయి పోటీల విశేషాలను వివరించారు. వీరిలో %ు%. అన్షిత విజువల్ ఆర్ట్స్ (2%ణ%) లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొంది, పూణే లో జరిగే జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో పాల్గొంటున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర స్థాయి బహుమతులు పొందిన విద్యార్థుల వివరాలు:

1. V. అన్షిత, విజువల్ ఆర్ట్స్ (2D) – ప్రథమ బహుమతి
2. M ధవళ, శాస్త్రీయ నృత్యం – ద్వితీయ బహుమతి
3. సేవిత శ్రీ వైష్ణవి, గాత్ర సంగీతం – ద్వితీయ బహుమతి
4. G. అభినవ్ భవన్, వాద్య సంగీతం – ద్వితీయ బహుమతి
5. భావన, వాద్య సంగీతం – తృతీయ బహుమతి
6. Pశ్రీ వైష్ణవి, B. మీనామృత, – విజువల్ ఆర్ట్స్ (3%ణ%) గ్రూప్ – ప్రోత్సాహక బహుమతి
7. B సుగంధీని, విజువల్ ఆర్ట్స్ –3%ణ% – ప్రోత్సాహక బహుమతి.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజశేఖర్, ఎస్కే. సైదులు, ఎన్. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# సౌదా కంపెనీ హెచ్ఆర్ కు వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు

## వీకే -7 ఓసీ ఆఫ్ లోడింగ్ జేఏసీ పాత వారి ఉద్యోగాల అవకాశాలపై వినతి పత్రం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్లో సింగం

చుంచుపల్లి మండలం రుద్రంపూర్.వి కె ఓ సీ ప్రాజెక్ట్ ఓబి కంపెనీ సౌధ పాత కార్మికుల ఉద్యోగ నియామకాల విషయంలో అవలంబిస్తున్న తీరుపై గురువారం సౌధ కంపెనీ హెచ్ఆర్ వాసుదేవ్ కి జేఏసీ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం అందజేసారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలు నుంచి ఓబీలలో పనిచేస్తున్న పాత కార్మికులను కొత్తగా టెండర్ పొందినటువంటి సౌదా కంపెనీ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పాతవారిని పక్కన పెట్టి కొత్తవారిని ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. ఈ విషయమై కార్మికులందరికీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కార్మికుడికి అన్యాయం జరగకుండా అన్ని కార్మిక సంఘాల నాయకులు కలిసి కంపెనీ వారికి భవిష్యత్తులో ఏ ఒక్క కార్మికుడికి అన్యాయం జరిగిన ఉద్యోగానికి తీసుకోకుండా మొండి వైఖరి ప్రదర్శిస్తున్న యాజమాన్యం నిరంకుశ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలన్నీ కూడా పోరాటానికి సిద్ధమవుతాయని తెలియజేస్తూ దానికి పూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని తెలియజేస్తూ యాజమాన్యానికి వివరించడం వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పాల్గొన్నారు

# ఈనెల 16న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి సంస్థ సౌజన్యంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సారధ్యంలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా కొత్తగూడెం క్లబ్ కొత్తగూడెం క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఈ జాబ్ మేళాలో 65 కంపెనీలకు పైగా పాల్గొననున్నాయని, మూడువేలకుపైగా ఉద్యోగాల కల్పనా లక్ష్యంగా జాబ్ మేళా నిర్వస్తున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా విడుదలైన క్యూ ఆర్ కోడ్ ద్వారా అప్పటివరకు మూడు వేలమంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. కొత్తగూడెం క్లబ్బులో ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటలవరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, శిభిరంలో కూడా నమోదు ప్రక్రియ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శిభిరాన్ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సింగరేణి అధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాతోపాటు ఇతర జిల్లా నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ, యువజన, విద్యార్థి, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సాబీర్ పాషా తెలిపారు.

# కొత్తగూడెం ఏరియా లో నిబంధనలకు విరుద్ధంగా వీకే కోల్ మైన్ సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ.

## కార్మిక చట్టాలకు తూట్లుపొడుస్తున్న సౌధ కంపెనీ పై మండిపడ్డ గుర్తింపు సంఘం, ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం బుధవారం ఉదయం 9:30 గంటలకు మొదటి షిఫ్ట్ లో కాలంచెల్లిన,ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని పోత లోడర్ పై గంప.అచ్చయ్య(35) అనే డ్రైవర్ లోడ్ తో వస్తుండగా అదుపుతప్పి పల్టీ పడింది దాంతో డ్రైవర్కితీవ్రగాయాలయ్యాయి, గాయాలపాలైన కాంట్రాక్ట్ కార్మికుడికి ఆక్సిడెంట్ రిపోర్ట్ రాయకుండా,సింగరేణిఆసుపత్రిల ో వైద్యం అందించకుండా ప్రవేట్ ఆసుపత్రిలోవైద్యం అందించడం తోసౌధ కంపెనీ పై తీవ్రస్థాయిలో ఎఐటియుసి కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావుమండిపడ్డారు,రాజకీయపలు కుబడి ఉపయోగించుకొని కనీస రక్షణసూత్రాలు పాటించకుండా ఉత్పత్తిని ద్యేయంగా పెట్టుకొని కార్మికుల ప్రాణాలతో సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ చలగటం ఆడుతుందనీ అన్నారు, వీకే కోల్ మైన్ ఆఫ్ లోడింగ్ క్వారీలో అదుపుతప్పి బోల్తాపడిన లోడర్ నెంబర్–11 కాలం చెల్లిన పాతది అని,ఆ లోడర్ కి ఎలాంటి ఫిట్నెస్ సర్టిఫికెట్ లేదు అని,కనీసం నంబర్ ప్లేట్ కూడా లేదని తెలిపారు,సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుడు విధులు నిర్వహించా లంటే కొన్ని నిబంధనలు ఉంటాయి వాటిని సైతం బేకరతుచేస్తూ సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీనీ సదరు కాంట్ర ాక్టర్ నడుపుతున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు,సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి ఆసుపత్రి నుండి మెడికల్ ఫీట్ సర్టిఫికెట్, మరియు సింగరేణి వీటిసి నందు శిక్షణపొంది అర్హతకలిగిన సర్టిఫికెట్ పొంది క్వారీ లో విధులు నిర్వహించా ల్సింటుంది అవి ఏమి లేకుండా రాజకీయ పలుకుబడితో ఇష్టారాజ్యంగా సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ నడిపిస్తుంది అని అన్నారు, అదేవిధంగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడు అచ్చయ్య కి క్వారీ లో విధులు నిర్వహించ డానికి ఎలాంటి అర్హత కలిగిన సర్టిఫికెట్స్ లేవని అందుకే ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యంఅందిస్తున్నారనిమండిపడ్డారు, ఇప్పటికైనా డిజిఎంఎస్ స్థాయి అధికారి జరిగిన ప్రమాదంపై అలాగే కార్మిక చట్టాలకు తూట్లుపొడుస్తున్న ఇలాంటి సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ పై ఒకసారి విచారణ జరిపి చర్యలు తీసుకోనీ కార్మికుల ప్రాణాలను కాపాడాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి వి. మల్లికార్జునరావు డిమాండ్ చేశారు.

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ : రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పాల్వంచకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కల్లూరు మండలం పరిధి నారాయణపురం గ్రామంలోని పొంగులేటి స్వగృహంలో ఆయనను కలిసి ఇందిరమ్మ గృహాల నిర్మాణాలపై,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కేటీపీఎస్ రిటైర్డ్ ఏడీఈ వై. వెంకటేశ్వరరావు, ఉండేటి శాంతి వర్ధన్,సామా వెంకటరెడ్డి,డిష్ నాగేశ్వరరావు,అజ్మీర జగదీష్, బావ్ సింగ్,చిట్యాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిస్కెట్ల అలంకరణలో శ్రీ భవాని శంకరుడు

## నక్కలపల్లిలో కార్తీక మాస 23వ రోజు ప్రదోష పూజలు వైభవం



చిట్యేల్, నవంబర్ 13: ఎల్లో సింగం ప్రతినిధి

అత్యంత పవిత్రమైన కార్తీక మాస శుభ సందర్భంగా నక్కలపల్లి గ్రామంలోని ప్రసిద్ధ భవాని శంకర స్వామి వారి దేవస్థానం లో ఇరువై మూడవ గురువారం (23వ రోజు) ప్రదోష కాల పూజలువైభవంగా నిర్వహిం చారు. గురువారం సాయంత్రం ప్రదోషకాలమునందు స్వామివారికి ఆలయ అర్చకులు మరియు భక్తులు కలిసి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు సమర్పించిన బిస్కెట్లతో శ్రీ భవాని శంకర స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ వినూత్న అలంకరణ భక్తులను విశేషంగా ఆకర్షించింది.కార్తీక మాస ప్రదోషకాల పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "ఓంనమశ్శివాయనామస్మరణ చేశారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

# విజేతలకు బహుమతులు పంపిణీ



ఎల్లో సింగం న్యూస్
హొళగుంద నవంబర్ 13

మండల కేంద్రమైన హొళగుంద లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో శ్రీశ్రీ భక్త కనకదాస్ 538 వ జయంతి సందర్భంగా శ్రీ శ్రీ భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించిన సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపల్ ప్రవీణ మాట్లాడుతూ మహోనీయుడు శ్రీ భక్త కనకదాసు ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజులు ఈ సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు పీహెచ్సీ డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమైన దశని మన ఇంటర్మీడియట్ లోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలని తల్లిదండ్రులకు కళాశాల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అందరు కూడా సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో మాధసి కురువ సంఘం గౌరవ అధ్యక్షులు కాలిక ప్రసాద్,సలహాదరుడు కొగిలాతోట శేషప్ప, డాక్టర్ రామాంజి,ఈసా, చిదానంద ఈరప్ప, పంపాపతి, దిడ్డి వెంకటేష్, కాకి పకీరప్ప,కృష్ణయ్య,జాకిర్, లక్మన్న,మంజు,సీఐటీసీ నాగరాజ్, గర్జప్ప, ఆనంద్, కృష్ణ వేణు, ఎం డి హళ్లి సర్పంచ్ సుధాకర్, సంఘం నాయకులు గిరి, గదిలింగప్ప,మల్లయ్య, గది,రాంకోటి, తదితరులు పాల్గొన్నారు

# పేదల పాలిటి పెన్నిధి.. ముఖ్యమంత్రి సహాయ నిధి

## చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు

### 18 మంది బాధితులకు సి.యం.రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎంపీ దగ్గుమళ్ళ

చిత్తూరు (ఎల్లో సింగం)
ముఖ్యమంత్రి సహాయ నిధి. పేదల పాలిట పెన్నిధిగా నిలుస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఆపదలో ఉన్న ఆప్తులకు ఈ విధంగా ఆపన్న హస్తాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు. పేదలకు చేయూతనివ్వడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆయన తెలియజేశారు. చిత్తూరులోని పార్లమెంటు కార్యాలయంలో గురువారం సుమారు 18 మంది బాధితులకు 10,89,041 రూపాయల చెక్కులను విడి విడిగా అందించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ. చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఇప్పటికే ఎంతోమంది ఆప్తులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తోడ్పాటునందించడం జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. తాజాగా సుమారు 18 మంది బాధితులకు విడి విడిగా 10,89,041 రూపాయల చెక్కులను అందించి, వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవడం సంతృప్తినిచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతిగా పనిచేస్తూ. వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బాటలో నడుస్తూ. తాను కూడా ప్రజాసేవే పరమావధిగా భావించి,తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ఈ సందర్భంగా వివరించారు. చెక్కులు అందుకున్న బాధితులు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదు: ప్రజల ప్రయోజనార్థం తీసుకున్న నూతన మార్గం

### (పీపీపీ) విధానంపై ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని, అసత్య ఆరోపణలను ఖండిస్తున్న, ప్రభుత్వ విప్

నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
నిన్న నందిగామలో ప్రతిపక్షం నిర్వహించిన ర్యాలీ కేవలం "అజ్ఞానం, బాధ్యతారాహిత్యం, రాజకీయ స్వార్థం" తప్ప మరొకటి కాదని ఆమె స్పష్టం చేశారు.లి
పీపీపీ అంటే 'ప్రైవేటీకరణ' కాదు. లిఇది గత వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ, పనులు వేగంగా పూర్తి చేసి, పేదలకు ఉచిత వైద్యం, విద్య అందించడానికి తీసుకున్న దూర దృష్టితో కూడిన నిర్ణయం."

లిపీపీపీ విధానం %-% ప్రజలకు లభించే ప్రధాన ప్రయోజనాలు

"ప్రతిపక్షం వక్రీకరిస్తున్నట్లు కాకుండా, పీపీపీ విధానం ద్వారా ప్రజలకు లభించే వాస్తవ ప్రయోజనాలు ఇవి:"

1. పూర్తి ప్రభుత్వ నియంత్రణ: కళాశాలల యాజమాన్య హక్కులు 100% ప్రభుత్వానివే! ప్రైవేట్ భాగస్వాములు కేవలం 33 సంవత్సరాలపాటు నిర్వహణ మాత్రమే చేపడతారు. ఒక్క అంగుళం భూమి కూడా అమ్మబడదు.
2. పేద విద్యార్థికి ఉచిత విద్య: కొత్త కళాశాలల్లోని మొత్తం సీట్లలో 50% సీట్లు (కన్వీనర్ కోటా) పేద మధ్యతరగతి విద్యార్థులకు పూర్తి ఉచితంగా లభిస్తాయి.
3. ఉచిత కార్పొరేట్ వైద్యం: ఆసుపత్రులలోని 70% పడకలు డా. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు ఉచిత చికిత్స కోసం కేటాయించబడతాయి.
4. వేగవంతమైన అభివృద్ధి: ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా నిర్మాణాలు ఆలస్యం కాకుండా, అత్యాధునిక మౌలిక వసతులు సమయానికి పూర్తవుతాయి.
5. ఉపాధి విస్తరణ: మెడికల్ కాలేజీలతో పాటు అనుబంధంగా నర్సింగ్, పారామెడికల్ రంగాల్లో వేలాది ఉద్యోగావకాశాలు స్థానిక యువతకు లభిస్తాయి.

**గత వైఫల్యాలు -అందుకే పీపీపీ అవసరం!**

6ఈరోజు పీపీపీని వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షం, ప్రజలకు సమాధానం చెప్పాల్సిన ముఖ్య విషయాలు:"

నిధుల మళ్లింపు: 17 కొత్త కాలేజీల కోసం కేటాయించిన ?8,480 కోట్లలో, గత ప్రభుత్వం కేవలం ?1,550 కోట్లు మాత్రమే ఖర్చు చేసి, మిగిలిన నిధులను దారి మళ్లించి, నిర్మాణాలను ఎందుకు అసంపూర్తిగా వదిలేసింది?

23 ఏళ్ల కాలయాపన: గత ప్రభుత్వం పని చేసిన వేగంతో వెళితే ఈ కళాశాలలు పూర్తి కావడానికి 23 సంవత్సరాలు పట్టేది. ప్రజారోగ్యం అంతకాలం ఎదురుచూడగలదా?

నిజమైన ప్రైవేటీకరణ: ప్రభుత్వ సీట్ల ఫీజులను ?12 లక్షల నుంచి ?20 లక్షల వరకు పెంచిన 'సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్' ను తెచ్చి, పేద విద్యార్థిని ప్రభుత్వ విద్యకు దూరం చేసింది ఎవరు?



"గతంలో కళాశాలలను అసంపూర్తిగా వదిలేసి, విద్యను ఖరీదైనదిగా మార్చిన మీరు, ఇప్పుడు పీపీపీపై తప్పుడు ప్రచారం చేయడం ప్రజలను మోసగట్టే నిస్సిగ్గు రాజకీయ ప్రయత్నం తప్ప మరొకటి కాదు."

మా లక్ష్యం:
'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' నిర్మాణమే
"ప్రజా ప్రయోజనాల ముందు ఈ రాజకీయ స్వార్థం నిలబడబోదు. పీపీపీ అంటే ప్రజల భాగస్వామ్యం %-% ప్రైవేటీకరణ కాదు. వైద్య రంగంలో పారదర్శకత, సమర్థత, వేగం కలిగిన ఈ సహకారం ద్వారానే 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' సాధ్యమవుతుంది."
– తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే గవర్నమెంట్ విప్
జై ఆంధ్రప్రదేశ్!

## కంచికచర్లలో మండల/గ్రామ పార్టీ, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలులిపోలింగ్ బూత్కన్వీనర్లలిప్రమాణస్వీకార మహెూత్సవంలో ప్రభుత్వ విప్.

కంచికచర్ల ఎల్లో సింగం రిపోర్టార్
మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల/గ్రామ పార్టీ క్లస్టర్,యూనిట్ ఇన్చార్జిలు మరియు పోలింగ్ బూత్ కన్వీనర్ల ప్రమాణస్వీకార మహెూత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.




ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ ၊ తెలుగుదేశం పార్టీ అనేది కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన చరిత్ర అని పేర్కొన్నారు. తెలుగు వారి స్వాభిమానాన్ని ఢిల్లీకి చాటి చెప్పిన మహనీయుడు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు సేవలను స్మరించుకున్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని, పార్టీ పదవి పెద్దది చిన్నది అనేది కాదు, అది దక్కడం స్వయంగా ఒక గౌరవప్రదమైన విషయం అని ఎమ్మెల్యే సౌమ్య గారు చెప్పారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలాన్ని మరింత పెంచేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు, స్కీమ్ ప్రెసిడెంట్లు, మండల పార్టీ నేతలు,నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు మరియు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత, పౌష్టికాహారంతో ఆరోగ్యం

### కిశోర బాలల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి: ఆర్.బి.ఎస్.కె పిఓ

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
పరిశుభ్రత పాటించడం,పౌష్టికాహారం తీసుకోవడంతో ఆరోగ్యం మెరుగ్గా ఉంటూ, వ్యాదులు దరి చేరవని జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు వెల్లడించారు. ఎమ్.జె.పి బిసి వెల్ఫేర్ హాస్టల్ ను వైద్య బృందంతో కలిసి గురువారం సందర్శించారు. తొలుత సిక్ రిజిస్టర్ తనిఖీ చేసి నమోదు చేసిన ఆరోగ్య సమస్యలు పరిశీలించారు. విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పై ఆరా తీశారు. హిమోగ్లోబిన్ పరీక్షల రికార్డు పరిశీలించి నార్మల్,మైల్డ్,మోడరేట్, సివియర్ ఎనీమియా గా ఎంత మంది విద్యార్థులకు నిర్ధారించారు తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. ఏ చిన్న అనారోగ్య లక్షణాన్ని గుర్తించినా జాప్యం లేకుండా తగు చికిత్స అందించాలని హాస్టల్, వైద్య సిబ్బందికి సూచించారు. కిచెన్ సిబ్బందితో మాట్లాడి పరిశుభ్రత తీరుపై ఆరా తీశారు. ప్రతివారం హాస్టల్ లో డ్రైడే నిర్వహించాలని హెచ్ఎమ్ కు సూచించారు. అనంతరం విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ఆరోగ్యంపై రక్తహీనత ఎక్కువగా ప్రభావం చూపుతుందనీ,తప్పనిసరిగా నిర్దేశించి మోతాదులో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించాలని సూచించారు. పోషకాహారం సక్రమంగా తీసుకోవాలని ఆహారం విషయంలో అశ్రద్ధ చూపరాదని హితవు పలికారు. కిశోర బాలికల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది ఎక్కువ శ్రద్ధ చూపాలన్నారు. ఆర్.కె.ఎస్.కె లో బాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు,ఆరోగ్య కేంద్రాల్లో కౌమారుల స్నేహ పూర్వక ఆరోగ్య క్లినిక్ ల(ఏఎఫ్.హెచ్.సి) ద్వారా కిశోర బాలికలకు మెరుగైన వైద్య సేవలు, సూచనలు,కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్. షకీల మొహమ్మద్, డెమో డి. గిరిబాబు,ఈఓ వాసుదేవరావు,సూపర్వైజర్ బి. పుష్ప,వైద్య సిబ్బంది సావిత్రి,శాంతి, హాస్టల్ సిబ్బంది,ఆశ లు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే దేవుళ్ళు

## మన్యంలో మెరిసిన పసుపు పండుగ

-కార్యకర్తల అభీష్టమే పార్టీ ధ్యేయం
-రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి
-ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్





**రంపచోడవరం(ఎల్లో సింగం ప్రతినిధి):** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పటిష్టమైన పునాదులు అని రంపచోడవరం ఎమ్మెల్యేమరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. స్థానిక సీతపల్లి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో గురువారం మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ ఇంచార్జిల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత ఆమె మరియు పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ ల సౌజన్యములో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటావిష్కరణ చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ గావించారు. తరువాత మా తెలుగుతల్లికి మల్లెపూదండ పాటతో కార్యక్రమం సాగించించారు. అనంతరం నిర్వహించన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నూతన ఉత్తే జంతో ప్రతీ కార్యకర్త ముందుకు సాగాలన్నారు. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకూ అందరి సంతృప్తే ధ్యేయం ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. అలాగే తెలుగుదేశం బడుగుల పార్టీ అని గిరిజన పక్షపాత పార్టీ అని కొనియాడారు. కేంద్ర పార్టీ ఆదేశాలతో నియోజకవర్గం స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో ఈ వేడుకలు నిర్వహించాలని అధిష్టానం సూచనలు మేరకు అంగరంగ వైభవంగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ వాతావరణం ప్రస్తుతం పసుపు సైనికల పండుగలా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని నిబద్ధతకు నిలువుటద్దం అని పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్త ఆత్మ గౌరవ సూచికగా ప్రత్యేక గుర్తింపు కలిగిస్తుందని కొనియాడారు. పార్టీ శ్రేణుల్లో సముచిత స్థానాలు ఇవ్వటమే కాకుండా కార్యకర్తల సంక్షేమం లో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించే పార్టీ అన్నారు. బడుగు బలహీన, ఎస్సీ, ఎస్టీ తదితర వర్గాల అభ్యున్నతికి కృషి చేసి వారి జీవితాల్లో జీవన ప్రమాణాలు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెల్లిందన్నారు. మన కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చిన ఘనత మనదే అన్నారు. ప్రస్తుతం పార్టీలో అన్ని పదవులు పూర్తి పారదర్శకంగా చేసినట్లు తెలిపారు. ఇక్కడ ఉన్న ప్రతీ కార్యకర్త యొక్క కష్టం నాకు తెలుసు అని అందరి యోగ క్షేమాలు చూసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో రాష్టాన్ని రావణకాష్టంగా మార్చి ఆర్ధిక సంక్షోభంలో నెట్టి అదోగతి పాలు చేసి సర్వం నాశనం చేసినట్లు తెలిపారు. ఇక్కడ ఉన్న ప్రతిపక్షపార్టీలో కొందరు ఇష్టరాజ్యంగా వ్యవహారం చేయటం దారుణమన్నారు. ప్రతీ గ్రామంలో మన పార్టీ జెండా ఎగరాలని కోరారు. దానికి గాను మన ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పధకాలు, మంచిపనులు అన్ని విస్తృత చైతన్యం చేయాలని సూచించారు. అన్ని వర్గాలకు న్యాయం చేసిన సర్కార్ కూటమిదే అన్నారు. అన్ని వర్గాలకు సముచిత అవకాశాలు కల్పించే పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు. నియోజకవర్గములో అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని దానికి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయబావుటా ఎగుర వేయాలని కోరారు. దానిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేను మీకు పూర్తిస్థాయి లో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇలాంటి పండగ వాతావరణం సృష్టికి కారకులైన గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూ రమేష్, వంతల రాజేశ్వరి పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితర వక్తలు మాట్లాడుతూ పార్టీ యొక్క విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. పార్టీలో విధేయతతో పార్టీ సిద్ధాంతాలు ప్రకారం నడుచుకోవాలని కోరారు. పార్టీ ఆవిర్భావం నుండి మన్యంలో పార్టీ అమలు చేసిన అనేక సంక్షేమ పధకాలపై వివరించారు. పార్టీలో త్యాగాలు చేసిన కార్యకర్తల మనోభావాలు తెలుసుకుని ముందుకు సాగాలని కోరారు. గ్రామ స్థాయిలో సీనియర్ నాయకులను కలుపుకొని ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీ ఇంచార్జి లతో అనుబంధం కమిటి సభ్యులతో ప్రమాణ స్వీకారం ఈ క్రింది విధంగా తెలుగుదేశం పార్టీ ఆశయాలకు, పవిత్ర లక్ష్యాలకు కట్టుబడి వుంటూ, పార్టీ సభ్యునిగా క్రమశిక్షణతో, ప్రజాసేవా భావంతో మనసా వాచా కర్మేణా నిరంతరం పాటుబడుతూ, నిస్వార్థంగా, అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా,దీక్షాదక్షతలతో, అంకితభావంతో తెలుగుదేశం ప్రతిష్టను, ప్రతిపత్తిని పరిరక్షించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తూ, పార్టీ మరియు ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, నిత్యచైతన్యంతో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకై నా వంతు గా విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించగలనని ప్రమాణం చేయించారు. అలాగే నూతముగా ఎన్నికైన 11 మండలాల బాద్యులకు అనుబంధం కమిటీల సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్యేలు పార్టీ సీనియర్ నాయకులుచే ఘనంగా సన్మానించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నూతన ఉత్తేజంతో పనిచేయాలని కోరారు. అలాగే ఆయా మండలం కమిటీ వారితో ఫోటో గ్రాఫ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాత మండల పార్టీ అధ్యక్షులకు ఘనంగా సన్మానం చేసి అభినంది%శీ%చారు. వారి సేవలను సూచనలు సలహాలు ఎప్పుడు పార్టీకి కావాలని కోరారు. కార్యక్రమంలో సుమారు 5వేల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, %ూవీజ% చైర్మన్ లోతా లక్ష్మణరావు, రాష్ట్ర నూర్ భాష డైరెక్టర్ షేక్ సుభానీ, %ూ్రా××జ% డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, సీనియర్ నాయకులు దంతులూరి శివరామ చంద్రరాజు,మండలం పార్టీ అధ్యక్షులు రంపచోడవరం పెంటపాటి అనంతమోహన్, అడ్డతీగల మండలం పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణ రెడ్డి, గంగవరం మండలం పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, జర్తా వెంకటరమణ రెడ్డి, గంగవరం మండలం పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, దేవీపట్నం మండలం పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, మారేడుమిల్లి మండలం పార్టీ అధ్యక్షులు గురుకు శేషుకుమార్, వై. రామవరం మండలం పార్టీ అధ్యక్షులు పొత్తూరి కాంతరెడ్డి, చింతూరు మండలం పార్టీ అధ్యక్షులు జమాల్ ఖాన్, కూనవరం మండలం పార్టీ అధ్యక్షులు యడవల్లి భాస్కరరావు, వీ ఆర్ పురం మండలం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్, ఎటపాక మండలం పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, రాజవొమ్మంగి మండలం పార్టీ అధ్యక్షులు జి. పెద్దిరాజు, %ూాజూ% చైర్మన్లు ముప్పానకేశవ్, మాగపు బాబురావు, కోండ్ల చిన్న కొండారెడ్డి, పల్లాల లక్ష్మి భూపతిరెడ్డి, మాచినేని రాజేష్, సీతపల్లి దేవస్థానం చైర్మన్ కుంజం బాపన్నదొర, దేవీ పట్నం దేవస్థానం చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అడబాల బాపిరాజు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మరిచేట్ల వెంకటేశ్వరరావు, పార్లమెంట్ ఎస్టీ విభాగం అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి,. చలపతి, ప్రసాద్, బి. శ్రీకాంత్, నియోజకవర్గం తెలుగు యువత మహిళా అధ్యక్షులు ముప్పన సావిత్రి, భాస్కర రావు, రాజవొమ్మంగి మాజీ మండలం పార్టీ అధ్యక్షులు గణజాల తాతారావు, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా బాబీ, జడ్పీటీసీ రంగారెడ్డి, %ుచీూఖీ% మాజీ ఉపాధ్యక్షులు పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ నిరంజనీ దేవి , %ూవీజ% డైరెక్టర్లు శివ, మాణిక్యం, అమ్మాజీ, ఎంపీటీసీ లు కూర రమణమ్మ, నల్లా సత్యనారాయణ, సుబ్బారావు, పి. ఆదినారాయణ, గున్నమ్మ, సువర్ణరాజు, మాజీ ఎంపీపీలు అన్నం సత్తి బాబు, రెడ్డి రమణ, మాధవరెడ్డి, మాజీ జడ్పీటీసీలు కన్యాకా పరమేశ్వరి, సీనియర్ నాయకులు మధు సుధన్రావు అలాగే అధిక సంఖ్యలో కార్యకర్తలువివిధ అనుబంధం కమిటీల ప్రతినిధులు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు నాణ్యతా వారోత్సవాలు-2025, కొత్తగూడెం ఏరియా

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏరియా జిఎం ఎం. షాలెం రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**
కొత్తగూడెం : సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం నందు ఉదయం 09.30 గంటలకు బొగ్గు నాణ్యతా వారోత్సవాలను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిధి గా హాజరై ప్రారంభించారు. ఈ యొక్క బొగ్గు నాణ్యతా వారోత్సవాలు తేదీ 13-11-2025 నుండి 19-11-2025 వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కొత్తగూడెం ఏరియా జిఎం నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం షాలెం రాజు మాట్లాడుతూ%ొ% సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ గారి సారధ్యంలో మన సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు న్యాయమైన బొగ్గును గత 135 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకుందని, ప్రస్తుత పరిస్థితులు సింగరేణి సంస్థ బొగ్గు మార్కెట్లో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటుందని, అందువల్ల పోటీ తట్టుకునేందుకు ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా నాణ్యతా ప్రమాణమును అర్ధం చేసుకొని సంస్థలో పని చేస్తున్న అందరూ కూడా తమ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో మట్టి, రాయిని వేరు చేసి నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థ పురోభివృద్ధికి మరియు సంస్థ గౌరవ మర్యాదలు పెరిగేలా వినియోగదారుల సంతృప్తి మేరకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా పనిలో కూడా నాణ్యత పాటించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. అదే విదముగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు మరియు అధిపతులు ఉద్యోగులందరిచే నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించి, అందరిచే నాణ్యతా ప్రతిజ్ఞ చేపించారు.తదుపరి క్వాలిటి ఎస్.ఓ.ఎం కే. సత్యనారాయణ రాజు అందరిచే నాణ్యతా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి గౌస్, ఎస్ఓటు జిఎం జి. వి. కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, క్వాలిటి ఎస్.ఓ.ఎం కే.సత్యనారాయణ రాజు, ఇతర కొత్తగూడెం ఏరియా వివిధ విభాగాధిపతులు, శాఖాధిపతులు, అధికారులు మరియు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారమే ధ్యేయం...

## ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పేదల సొంతింటి కలను నిజం చేయడమే సీఎం చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. బుధవారం బొబ్బిలి నియోజక వర్గ పరిధిలో గల తెర్లాం మండ లంలో  తెర్లాం, చిన్నయ్యపేట గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే  బేబినాయన మరి యు బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు లు పాల్గొన్నారు .ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో 3 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేశామన్నారు. గత ఏడాది జూన్ నుంచి ఇప్పటివరకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా వివిధ విభాగాల కింద ఈ ఇళ్ల నిర్మాణం చేపట్టారని అన్నారు. 2014-19 మధ్య టీడీపీ హయాంలో 8 లక్ష ల ఇళ్లు నిర్మించారని, ఇప్పుడు 17 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు





పూర్తి చేశామని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న మిగతా ఇళ్ల ను కూడా త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదా రులకు అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బొబ్బిలి నియోజకవర్గంలో మొత్తం 1057 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేశామని, ఇంకా అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు నర్సుప ల్లి వెంకటేష్ , మర్రాపు శంకర్, టీడీపీ నాయ కులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నా రు...

# జిల్లా స్థాయి టైక్వాండో పోటీలకు సాయి వికాస్ విద్యార్థుల ఎంపిక

## -జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన చిట్వేల్ విద్యార్థులు - కరస్పాండెంట్ రెడ్డయ్య అభినందన

చిట్వేల్, నవంబర్ 13ఎల్లో సింగం ప్రతినిధి
అన్నమయ్య జిల్లా, చిట్వేల్‌లోని శ్రీ సాయి వికాస్ హై స్కూల్ విద్యార్థులు క్రీడా రంగంలో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో మెరిసిన ఈ విద్యార్థులు, ఆ తర్వాత రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అద్భుత ప్రదర్శన ఇచ్చి జాతీయ వేదికపై తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు.

**-జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు:**

**సాయి వికాస్ హై స్కూల్ నుండి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు:**

వై. అనూజ్ (9వ తరగతి)
పి. సుదీప్ (9వ తరగతి)
కె. ధావనేశ్వర్ రెడ్డి (7వ తరగతి)
కె. గీతేశ్వర్ రెడ్డి (6వ తరగతి)

**-కరస్పాండెంట్ అభినందన:**

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య విద్యార్థులను ఘనంగా అభినందించారు. "చదువుతో పాటు క్రీడలలోనూ మా విద్యార్థులు ప్రతిభ చూపడం మాకు ఎంతో గర్వకారణం. జాతీయ స్థాయిలోనూ విజయాలు సాధించి, పాఠశాల ఖ్యాతిని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను," అని ఆయన అన్నారు.
విద్యార్థులకు శిక్షణ అందించిన కోచ్ శివాజీ, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల ఈ విజయాలపై ఆనందం వ్యక్తం చేశారు.



జాతీయ స్థాయిలోనూ ఈ విద్యార్థులు పతకాలు సాధించాలని వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గంగమ్మ తల్లి దేవాలయం వద్ద 23వ అన్నదానం

## -బత్యాల భవన్ ఆధ్వర్యంలో కార్యక్రమం - ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు

చిట్వేల్, నవంబర్ 13: ఎల్లో సింగం ప్రతినిధి
రైల్వేకోడూరు పట్టణం, బలిజవీధిలో ఉన్న  గంగమ్మ తల్లి బత్యాల భవన్ నేతృత్వంలో ఈరోజు 23వ వారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ముత్యాల పెంచలయ్య సహకారం అందించారు.

**-అన్నదానం ప్రారంభం**

అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ  బత్యాల చంగల్ రాయుడు విచ్చేశారు.ఆయన కమిటీ సభ్యులు మరియు దాతలతో కలిసి ముందుగా గంగమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బత్యాల చంగల్ రాయుడు  మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని శ్రీ





గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం ద్వారా చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గురువారం క్రమం తప్పకుండా ఈ అన్నదాన కార్యక్రమం గంగమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్వహిస్తామని తెలియజేశారు.అలాగే, ఈ అన్నదాన కార్యక్రమానికి ఎవరైనా దాతలు ముందుకు వస్తే, వారి పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అమ్మవారు అనుగ్రహిస్తే నిత్య అన్నదానం చేయాలనే తన ఆకాంక్షను కూడా బత్యాల ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందారు.

# రామిరెడ్డి మల్లికార్జున రెడ్డి దశదిన కార్యక్రమంలో కె.కె. చౌదరి నివాళులు

## -రాఘవరాజ పురం గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఏపీ ఖాదీ చైర్మన్

చిట్వేల్, నవంబర్ 13: ఎల్లో సింగం ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె.కె. చౌదరి గురువారం రైల్వేకోడూరు మండలం, రాఘవరాజ పురం గ్రామంలో పర్యటించారు.గ్రామానికి చెందిన రామిరెడ్డి మల్లికార్జున రెడ్డి  దశదిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కందల లోకేష్ ఆహ్వానం మేరకు విచ్చేసిన చైర్మన్ కె.కె. చౌదరి, దివంగత రామిరెడ్డి మల్లికార్జున రెడ్డి  చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా చైర్మన్ మల్లికార్జున రెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులుకు పంపిణీ చేసిన

## పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులును గురువారం టిడిపి పార్టీ కార్యాలయంలో పంపిణీ చేసిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర.సితానగరం మండలం అంటిపేట గ్రామానికి చెందిన శెనపతి అప్పలస్వామి కుటుంబ సభ్యులకు62,038 రూ,,చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు. సితానగరం మండలం లచ్చయ్యపేట గ్రామానికి చెందిన వంజరపు కళావతి కుటుంబ సభ్యులకు 1,07,700రూ,, చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు. బలిజిపేట మండలం పలగర గ్రామానికి చెందిన పట్నాన సంగీతరాణి కీ23,400రూ,, చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు.ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర గారిని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి,ఎమ్మెల్యే విజయచంద్ర గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి అండగా నిలిచి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

## ఎమ్మెల్యే విజయ చంద్ర





**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
ప్రభుత్వంపై నమ్మకంతో పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి వారికి సముచిత గౌరవం దక్కుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం పార్వతీపురంమండలంలోని గోపాలపురం,అడ్డాపుశిల గ్రామాలకు చెందిన 150 వైసిపి కుటుంబాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పసుపు కండువాళ్ళు కప్పుకొని టిడిపిలోకి చేరారు. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర వారిని సాధనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలమంతా కూటమి ప్రభుత్వాన్ని దేనిని, గ్రామాలలో విభేదాలు మరిచి అందరూ ఐక్యమక్యంగా కూటమి ప్రభుత్వానికి మద్దతునిచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని, అలాగే క్రమశిక్షణకు మారుపేరైన టిడిపి పార్టీలో చేరి మంచి కార్యకర్తలుగా పేరు గడించుకుని నాయకులుగా ఎదగాలని ఆయన కోరారు. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తిస్తుందని, పదవుల కన్నా గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలని పనిచేస్తే గ్రామస్తుల దృష్టిలో మంచి పేరు సంపాదించుకొని తద్వారా పార్టీని పటిష్ట పరిచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## వైష్ణవి జ్యూయలర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
మన్యం జిల్లాలో గల పార్వతీపురం పట్టణం మెయిన్ రోడ్డులో చిన్నారి కాంప్లెక్సు ఎదురు గా వరదా ఉదయకుమార్, రాహుల్ వరదా ఏర్పాటు చేసిన శ్రీ శివపార్వతీ వైష్ణవి జ్యూ యలర్స్ షాపును పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గురువారం ప్రారంభిం చారు. యజమానులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర రిబ్బను కత్తిరించి నూతన షాపును ప్రారంభించారు. అలాగే యజమానులకు శుభాకాంక్షలు తెలిపి వ్యాపారం విజయవం తం కావాలని ఆకాంక్షించారు...

# వంగర మండలంలో “ఉల్లాస్” కార్యక్రమం పై

## వాలంటరీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం





**రాజాంవంగర ఎల్లోసింగం**
అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా “ఉల్లాస్” నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమం అమలులో భాగంగా, వంగర మండల పరిధిలోని గ్రామ స్థాయిలో ఉన్న 200 మంది వాలంటరీ టీచర్లకు గురువారం గురువారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని వాలంటరీ టీచర్లకు నిరక్షరాస్యుల గుర్తింపు, బోధన విధానాలు, సాధన పత్రాల వినియోగం, మరియు మదింపు విధానం వంటి అంశాలపై సవివరమైన మార్గదర్శకాలు అందజేయబడ్డాయి.

అక్షరాంధ్ర ఉల్లాస్ కార్యక్రమం కింద, ప్రతి గ్రామంలో ఇంకా నిరక్షరాస్యులుగా ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి సాధన పత్రాలు (లెర్నింగ్ షీట్లు) అందజేస్తారు. ఈ పత్రాల్లో ప్రాథమిక అక్షరజ్ఞానం, సంఖ్యలు, రోజువారీ జీవితానికి అవసరమైన పఠన-లిఖన అంశాలు ఉంటాయి. వీరికి వంద రోజులపాటు ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ఉల్లాస్ శిక్షణ తరగతులు నిర్వహించబడతాయి. తరగతుల అనంతరం పరీక్షలు నిర్వహించి అక్షరాస్యత ధృవపత్రాలు ఇవ్వబడతాయి.

ఈ సందర్భంగా ఎంపీడీవో టి.రాజారావు గారు మాట్లాడుతూ ు
“నిరక్షరాస్యత నిర్మూలన సమగ్ర గ్రామ అభివృద్ధికి మొదటి అడుగు. ప్రతి వాలంటరీ టీచర్ ఈ ఉల్లాస్ తరగతుల ద్వారా గ్రామంలో అక్షరాస్యతను పెంపొందించే లక్ష్యంతో కృషి చేయాలి” అని తెలిపారు.

ఎంపీపీ ఉత్తరావిల్లి సురేష్ ముఖర్జీ మాట్లాడుతూ ు
“ఉల్లాస్ తరగతులు ప్రతి గ్రామంలో సజీవంగా సాగుతూ, ప్రతి ఒక్క నిరక్షరాస్యుడిని అక్షరజ్ఞానంతో పరిచయం చేయడం ద్వారా వంగర మండలాన్ని శతశాతం అక్షరాస్య మండలంగా తీర్చిదిద్దుదాం” అని అన్నారు.

శిక్షణా కార్యక్రమంలో గౌరవ ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ గారు, ఎంపీడీవో శ్రీ టి.రాజారావు గారు,జిల్లా రిసోర్స్ పర్సన్లు కె.కిషోర్ కుమార్ మరియు కె.శంకర్ రావు ,మండల విద్యా అధికారులు పి.వెంకటరావు(%ఎవశీ%-1),యెం.కూర్మినాయుడు((%ఎవశీ-2), %ఏపీఎం శ్రీమతి మంగమ్మ గారు, %చీ=జు+ూ ాూా% సత్యవతి గారు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, వి.ఓ.ఏ.లు, మరియు వాలంటరీ టీచర్లు పెదాలు పాల్గొన్నారు.

## పసుపులేటి సురేష్‌కు వివాహ శుభాకాంక్షలు

### ఎగువ రెడ్డిపల్లిలో హల్దీ వేడుకలో పాల్గొన్న ఏపీ ఖాదీ చైర్మన్ కె.కె. చౌదరి





**చిట్వేల్, నవంబర్ 13: ఎల్లో సింగం ప్రతినిధి**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె.కె. చౌదరి గురువారం పుల్లంపేట మండలం, ఎగువ రెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చెందిన పసుపులేటి సుబ్బరాయుడు ఆహ్వానం మేరకు, ఆయన తన కుమారుడు సురేష్ వివాహ మహోత్సవంలో భాగంగా జరుగుతున్న హల్దీ (పసుపు) కార్యక్రమంలో పాల్గొన్నారు.కె.కె. చౌదరి వరుడు సురేష్‌ను ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్న వధూవరులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ కె.కె. చౌదరి మాట్లాడుతూ, శుభకార్యాల్లో పాల్గొనడం ద్వారా ప్రజలతో అనుబంధం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి...

## ఎమ్మెల్యే బోనేల విజయ్ చంద్ర

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి అని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను పం పిణీ చేశారు. సీతానగరం మండలం అంటి పేట గ్రామానికి చెందిన శెనపతి అప్పలస్వామి కుటుంబ సభ్యులకు రూ.62,038 లు, సీతానగరం మండలం లచ్చయ్యపేట గ్రామా నికి చెందిన వంజరపు కళావతి కుటుంబ స భ్యులకు రూ. 1,07,700 లు, బలిజిపేట మండలం పలగర గ్రామానికి చెందిన పట్నా న సంగీతరాణి రూ.23,400 లు చెక్కులను లబ్ధిదారులుకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర అం దజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనేల మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుం దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు సీఎం సహాయనిధి నుంచి ఆర్థి క సహాయనిధి కింద అందజేస్తున్నారని ఎ మ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు.ఈ సంద ర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ను సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే సీఎం సహాయ ని ధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అంద జేశారని తెలిపారు, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోలేమని ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు ,ఎమ్మెల్యే విజయ్ చంద్ర లకూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



## డోన్ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు





**ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ నవంబర్ 13 ఎల్లో సింగం**
డోన్ ప్రభుత్వ ఆసుపత్రి నందు భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు యువనేత సునీల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన గర్భవతులు బాలింతలు రోగులకు చికిత్స పొందుతున్న వారికి బ్రెడ్ ఆపిల్ భారతీయ జనతా యువమోర్చా నాయకులు కొత్తకోట విజయభాస్కర్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది,ఆస్పత్రికి వచ్చిన వారికి హాస్పిటల్ హాస్పిటల్ సూపరిండెండెంట్ డాక్టర్ హనీఫ్ భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్ పట్టణ కార్యదర్శి బద్రి సుధాకర్ మండల అధ్యక్షులు న్యాయవాది బొంకూరు రవికుమార్ గారు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది,అనంతరం కేక్ కట్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు మరెన్నో రమేష్ ఏబీవీపీ విభాగ్ ఎస్ ఎఫ్ ఎస్ విభాగ్ కన్వీనర్ మెట్టుపల్లి రాసి పోగుల రవి శేఖర్ దేవేంద్ర ఎలకపెంట చిరంజీవి డోన్ బాగ్ కన్వీనర్ గణేష్ దేవరాజ్ హరికృష్ణ కన్వీనర్ బాలాజీ ఖాజావలి పేరవలి. మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## యార్లగడ్డ కు రామన్నగూడెం ప్రజల కృతజ్ఞతలు



**బాపులపాడు, ఎల్లో సింగం**
బాపులపాడు మండలం రామన్నగూడెం గ్రామంలో గత కొన్ని సంవత్సరముల నుంచి జిల్లా పరిషత్ రోడ్డు గోతులతో అద్వానంగా మారింది. నడవడానికి, బైక్లు, ఆటోలు వెళ్లడానికి ఇబ్బందిగా ఉండటంతో గ్రామ ప్రజలు మన కూటమి నాయకులు అందరూ కలిసి డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ కి తెలియచేసారు. ఆయన వెంటనే స్పందించి మన గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్, అయిన యార్లగడ్డ వెంకట్రావు సమస్యను వివరించి ప్రజల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకివెళ్లారు. ఎమ్మెల్యే యార్లగడ్డ తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడి తాత్కాలిక మరమ్మత్తుల నిమిత్తం ఐదు లారీల్లో గ్రావిల్ మన రామన్నగూడెం గ్రామానికి పంపించడం అలాగే జెసిబి సహాయంతో పోసిన గ్రావెల్ ని దగ్గర ఉండి కూటమి నాయకులు సర్పంచ్ చదును చేయించడం జరిగింది. మన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ పిలిస్తే పలికే మంచి మనిషి గన్నవరం నియోజకవర్గం లో అభివృద్ధి బాటలో వెళ్తున్న ఎమ్మెల్యే వెంకట్రావ్ కి మన రామన్నగూడెం గ్రామ ప్రజలు తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. అట్లాగే సమస్యల పరిష్కారంలో వేగవంతంగా స్పందిస్తున్న వెంకట్రావ్ గన్నవరం గడ్డమీద మళ్లీ మళ్లీ ఎమ్మెల్యేగా ఉండాలని మనస్పూర్తిగా రామన్నగూడెం గ్రామ ప్రజల కోరుకుంటున్నారు.

## జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు దూరం తప్పనిసరిగా మాస్క్ ధరించాలి

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ



**నందలూరు, నవంబర్,13 (ఎల్లో సింగం ప్రతినిధి)**
వ్యాధిగ్రస్తులు వైద్యులు సిబ్బంది సూచనలు సలహాలు పాటించడంతోపాటు ఆరు నెలల పాటు మందులు వాడితే పూర్తిస్థాయిలో క్షయ వ్యాధి దూరమవుతుందని నందలూరు మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ప్రభుత్వ వైద్యులు శరత్ కార్తీక్ లు అన్నారు.ప్రధానమంత్రి టీబి ముక్తాభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నందలూరు మండలంలోని 13 మంది టీబీ పేషెంట్లను నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ దత్తత తీసుకున్నారు. గురువారం నందలూరు ప్రభుత్వ వైద్యశాల లో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వ్యాధి సోకిన వారు ప్రభుత్వం ఆరు నెలల పాటు ఉచితంగా అందించే మందులను వాడడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో ప్రజలలో తిరగకుండా మాస్కులు కచ్చితంగా వాడాలన్నారు.తద్వారా వ్యాధి నుండి బయటపడవచ్చున్నారు.మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో అధిక శక్తి లభిస్తుందన్నారు. క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.ఇంట్లో కూడా మాస్కు ధరించి ఉండాలన్నారు.అనంతరం రెండు నెలలకు సరిపడా పౌష్టిక ఆహార పదార్థాలను సర్పంచ్ జంబు సూర్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి సుబ్రహ్మణ్యం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రణీత్ శివరాం సిహెచ్ఓ వెంకటనారాయణ ఆరీఫ్.మాజీ మార్కెటింగ్ డైరెక్టర్లు బెస్త సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మాది శివకుమార్,పఠాన్ మహర్ ఖాన్,తాజ్ మార్ట్ అధినేత సయ్యద్ అఫ్జల్,శివ నరసింహులు,ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాచవరంలోని శ్రీ రామేశ్వరస్వామి వారిని దర్శించుకున్న విక్కుర్తి రాంబాబు



**కోడూరు:: ఎల్లో సింగం న్యూస్**
కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో కొలువుతీరిన శ్రీ రామేశ్వర స్వామి వారిని విక్కుర్తి రాంబాబు దర్శించుకున్నారు.శ్రీ రామేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు, లక్ష బిల్వార్చన, అభిషేకాలు, అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అందుబాటులో లేకపోవడంతో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విక్కుర్తి రాంబాబు గురువారం శ్రీ రామేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు విక్కుర్తి రాంబాబును ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ పాఠశాల గేటు నిర్లక్ష్య స్థితి - విద్యార్థుల భద్రతకు ముప్పు



**నందలూరు నవంబర్ 13,(ఎల్లో సింగం ప్రతినిధి)**
ఆడపూరు పంచాయితీ అగ్రహారం గ్రామంలోని స్థానిక ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గేటు పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో ఉండటం తల్లిదండ్రులు,గ్రామ ప్రజల్లో ఆందోళనకు కారణమైంది. పాఠశాల సమీపంలోని గేటు తాళం లేకుండా ఎప్పుడూ తెరిచినట్లే ఉండటంతో అనవసరంగా బయటి వ్యక్తులు,జంతువులు ప్రాంగణంలోకి ప్రవేశించే పరిస్థితి నెలకొంది.అదనంగా, పాఠశాల చుట్టూ పిచ్చి మొక్కలు అధికంగా పెరిగాయి.పాఠశాల ప్రాంగణం పరిశుభ్రత లోపించడం వల్ల దోమలు,పాముల భయం కూడా కలుగుతోందని తల్లిదండ్రులు తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి రోజు చిన్న చిన్న పిల్లలు ఈ పాఠశాలకు వస్తున్నారు. గేటు లేకపోవడం,పరిసరాలు శుభ్రంగా లేకపోవడం వల్ల పిల్లల భద్రతకు ముప్పు ఏర్పడుతోంది.అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.పాఠశాల విద్యార్థుల రక్షణ దృష్ట్యా సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి కొత్త గేటు ఏర్పాటు చేసి పాఠశాల చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# టీడీపీ బలోపేతానికి సమిష్టిగా పనిచేద్దాం...

## ఎమ్మెల్యే బేబినాయన

### అట్టహాసంగా క్లస్టర్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

టీడీపీ బలోపేతానికి అందరూ సమిష్టిగా పని చేద్దామని ఎమ్మెల్యే బేబినాయన ,బుడా చైర్మెన్ తెంటు లక్ష్మునాయుడు లు పేర్కొన్నారు. పట్టణంలోని బొబ్బిలి కోటలో తెలుగుదేశం పార్టీ మండల, యూనిట్, క్లస్టర్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన,బుడా చైర్మెన్ తెంటు లక్ష్మునాయుడు లతో కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యుల చేత ప్రమాణం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజలకు చేరువుగా ఉండి, ప్రభుత్వ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని సూచించారు. ప్రజల సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే బేబినాయన కోరారు.
బొబ్బిలి కోటలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి,అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి తదుపరి నియోజక వర్గంలో గల నూతనంగా నియమింపబడిన క్లస్టర్,యూనిట్,బూత్,మండల పార్టీ అధ్యక్షులు,గ్రామ కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి,వారందరికీ పార్టీని బలోపేతం చేస్తూ, నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ,సేవా కార్యక్రమాలు చేస్తూ, అభివృద్ధిపథంలో బొబ్బిలి నియోజక వర్గ ప్రజలందరి మన్నలను పొందేవిధంగా అందరూ పాటు పడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మంలో బొబ్బిలి నియోజకవర్గ పట్టణ మరి యు మండలాల అధ్యక్షులు,నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మండల, గ్రామ,క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్ ఛార్జ్ లు పాల్గొన్నారు...

## రాకెట్ సైన్స్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి ఎమ్మెల్యే అభినందనలు...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రోహిత్ ను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గురువారం టీడీపీ కా ర్యాలయంలో పుష్పగుచ్చం అందజేసి శాలు వతో సత్కరించారు. రాకెట్ సైన్స్, ఏరో నా టికల్ విభాగంలోని కొన్ని అంశాలును తెలు సుకునేందుకు ఈనెల ఐదున ఢిల్లీ వెళ్లిన రో హిత్ ఈ రంగాల్లో తన ప్రతిభ కనపర్చి అక్క డ అందరిని ఆకట్టుకొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లా డుతూ రాకెట్ సైన్స్ విభాగంలో పేరు ప్రఖ్యా తలు తీసుకువచ్చి మన జిల్లా ఖ్యాతిని దశ దిశల వ్యాపించేటట్టు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థి కుటుంబ సభ్యుల తో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లా డారు. ఢిల్లీ పర్యటనలో తన అనుభవాల ను ఈ విద్యార్థి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కు వివరించారు....

# హొన్నూరు కొట్టల గ్రామ సమస్యలను పట్టించుకోండి

ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 13

మండల పరిధిలోని హొన్నూరు కొట్టాలలో గ్రామంలో ఉన్న సమస్యలను పట్టించుకోవాలని గ్రామ ప్రజలు అధికారులకు తెలిపారు ఈ సందర్భంగా గురువారం మాట్లాడుతూ మూలకంప చెట్ల మధ్య ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ముళ్ళ కంపలను తొలగించాలని గాలికి వానకు సమస్య ఏర్పడుతుంది ఆ గ్రామ ప్రజలు తెలిపారు హొన్నూరు కొట్టాలలో మూడు గ్రామాలకు నీటి సరఫరా చేసే మంచినీటి బోరు వద్ద టైపు లీకే కావడం వల్ల గ్రామానికి మీరు సక్రమంగా రావడం లేదని ప్రజలు తెలిపారు ఉన్న నీరు అన్ని మంచినీటి బోరు వద్ద వృధాగా వెళ్ళిపోతున్నాయని పైపును వెంటనే మరమ్మతులు చేపట్టి గ్రామానికి సక్రమంగా త్రాగునీరు అందించాలన్నారు అలాగే మంచినీటి బోరు నుండి నీరు పొలాల్లో వెళ్లి పంట నష్టం కలిగిస్తున్నాయని రైతులు తెలిపారు సంబంధిత అధికారులు మంచినీటి పైప్లైన్ మరమ్మత్తు చేసి గ్రామానికి సక్రమంగా మంచినీటి సరఫరా చేయాలని గ్రామ ప్రజలు ప్రజలు డిమాండ్ చేశారు గ్రామంలో పారిశుధ్యంలో పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ ప్రజలు అధికారులకు సూచించారు గ్రామంలో తడి



చెత్త పొడి చెత్త ఎత్తే వారు కనుమరుగయ్యారని గ్రామస్తులున్నారు

## ఆనంగి రామ సుబ్బమ్మ దశదిన కార్యక్రమానికి ఖాదీ చైర్మన్ కె.కె. చౌదరి హాజరు



చిట్వేల్ నవంబర్ 13 ఎల్లో సింగం ప్రతినిధి

చిట్వేల మండలంలో చెర్లోపల్లి గ్రామంలో టిడిపి నాయకులు ఆనంగి బాలయ్య తల్లి శ్రీమతి ఆనంగి రామ సుబ్బమ్మ దశదిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ శ్రీ కె.కె. చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా చెర్లోపల్లి గ్రామ ప్రముఖ నాయకులు మించల అనంత్య యాదవ్, మించల బాలకృష్ణ యాదవ్, ఓబినేని రంగయ్య యాదవ్, మదిర గణేష్, మదిర కిరణ్, తుర్రా రెడ్డయ్య, పెదిబోయిన చెంచు రత్నం, ఆనంగి నరసయ్య, ఆనంగి చంద్ర, ఆనంగి పెంచలయ్య మరియు ఆనంగి బాలయ్య పాల్గొన్నారు.

## కర్నూలు ఎంపీ బస్తిపటి నాగరాజు కలిసిన టిడిపి యువనేత మంజునాథ్ గౌడ్

ఎల్లో సింగం హొళగుంద నవంబర్ 13

ఆదోని పట్టణంలో టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు వారి నివాసంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పూలమలతో ఘనంగా సన్మానించారని టీడీపీ యువ నేత మంజునాథ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా గురువారంయువ నేత మంజునాథ్ గౌడ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో హొళగుంద మండలం వెనకబడిన ప్రాంతమని రోడ్లు, త్రాగునీరు సమస్య ఉంది అని అభివృద్ధి లేక చాలా



నష్టపోతున్నారని మా మండల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారుకర్నూలు ఎంపీ బస్తిపటి నాగరాజు సానుకూలంగా స్పందిస్తూ ఆలూరు నియోజకవర్గంలోలి లిఆరు మండలల అభివృద్ధికి కృషి చేస్తానని ఏ మండలంలో కూడా ఒక్క సమస్య కూడా లేకుండా చూసుకుంటానని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు, అండగా ఉంటారని వారు తెలియజేశారు

## నూతన కేంద్రియ విద్యాలయానికి వెళ్లే అప్రోచ్ రోడ్ నిర్మాణానికి రూ.20 లక్షల రూపాయల నిధుల మంజూరు - ప్రభుత్వ విప్

నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

మండలంలోని రాఘవపురం గ్రామంలో నూతనముగా మంజూరు కాబడిన కేంద్రియ విద్యాలయానికి వెళ్లే అప్రోచ్ రోడ్ నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులను ఎమ్.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం కింద మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు తెలిపారు. ఈ నిధులతో రాఘవపురం గ్రామంలో నూతనముగా మంజూరు కాబడిన కేంద్రియ విద్యాలయానికి సులభంగా చేరుకునే విధంగా డబ్ల్యు.బి.ఎం (%ఔదీవీ%) రహదారి నిర్మాణం చేపడతామని, ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్య నిధులతో రాఘవపురం గ్రామంలో నూతనముగా మంజూరు కాబడిన కేంద్రియ విద్యాలయానికి సులభంగా చేరుకునే విధంగా డబ్ల్యు.బి.ఎం (%ఔదీవీ%) రహదారి నిర్మాణం చేపడతామని, ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "రాఘవపురం గ్రామంలో నూతన కేంద్రియ విద్యాలయం మంజూరు అవ్వడం విద్యారంగానికి ఎంతో మైలురాయి. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారా గ్రామస్తులకు సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి వస్తుందని," తంగిరాల సౌమ్య తెలియజేశారు.

# రాజంపేటలో యువకుడి ఆత్మహత్య ... విషాద ఘటన

చిట్వేల్ నవంబర్ 13 ఎల్లో సింగం ప్రతినిధి

రాజంపేట పట్టణాన్ని విషాదంలో ముంచెత్తిన ఘటన బుధవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో యేమిరెడ్డి హరి ప్రసాద్ రెడ్డి (39) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మొదట విషం తాగి, అనంతరం ఉరివేసుకొని జీవితం ముగించుకున్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం ప్రకారం, హరి ప్రసాద్ రెడ్డి ఆర్థిక సమస్యలు, కుటుంబ వివాదాలతో తీవ్ర ఒత్తిడికి గురైనట్లు తెలుస్తోంది. స్వస్థలం కర్నూలు జిల్లా చిన్న వంగలి గ్రామంగా పోలీసులు గుర్తించారు. వారం క్రితం ఆయన భార్య పద్మిని పుట్టింటికి వెళ్లిపోగా, ఇంట్లో ఒంటరిగానే ఉన్న సమయంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. అలర్ట్ అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా



స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు

# కష్టపడిన వారికి తగిన గుర్తింపు : కొనకళ్ల

**- యార్లగడ్డ నేతృత్వంలో గన్నవరం అభివృద్ధి పరుగులు**

**గన్నవరం, నవంబరు 13(ఎల్లో సింగం) :**

పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని జిల్లా టిడిపి అధ్యక్షులు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం గురువారం సాయంత్రం గన్నవరంలోని రోటరీ ఆడిటోరియంలో నిర్వహించారు. గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వద్రాణం హరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభకు అధ్యక్షత వహించిన వద్రాణం హరిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టపడిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఇస్తున్న విషయం ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణని చూస్తే అర్థమవుతుందన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎంపీగా పనిచేసిన ఆయన ప్రస్తుతం ఆర్టీసీ చైర్మన్గా సేవలందిస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల అరాచక పాలనకు ముగింపు పలికిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి అఖండ మెజార్టీ అని చేకూర్చారని వివరించారు. గన్నవరం నియోజకవర్గంలోని 85 పంచాయతీలలో పూర్తిస్థాయి పార్టీ కమిటీలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటారని కొనియాడారు. ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరంలో అరాచకాలు అభివృద్ధికి ప్రజలు పట్టడం కట్టారని ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే గన్నవరాన్ని రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలబెడతానని భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. గన్నవరం, ఉంగుటూరు మండలాల్లో తెలుగుదేశం పార్టీని





మరింత పటిష్ట పరచాల్సిన అవసరం ఉందని యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ టిడిపికి కంచుకోటని, ఈ నియోజకవర్గ ప్రజలు తనను రెండుసార్లు ఎంపీగా గెలిపించారని గుర్తుచేసుకున్నారు. గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు డబ్బు సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని ప్రజా సేవ చేయాలని ఏకైక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన గన్నవరం నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని చూరగొని భారీ మెజార్టీతో విజయం సాధించారని పేర్కొన్నారు. కష్టపడి పైకి వచ్చిన యార్లగడ్డకు ప్రజా సమస్యలు తెలుసని ఆయన నేతృత్వంలో గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానం చేరుకుంటుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గన్నవరం నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేసే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, గూడపాటి తులసి మోహన్, గొడ్డళ్ల చిన్న రామారావు, కొలుసు రవీంద్ర మండల కార్యదర్శి పుట్టా సురేష్, బోడపాటి రవి, కుందేటి చంద్రశేఖర్, కోనేరు సందీప్ తదితరులు అనుబంధ కమిటీలు బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, కోనేరు నాని, బొప్పన హరికృష్ణ, ముల్పూరి సాయి కళ్యాణి, బోడపాటి రవి, బస్సే నాగ ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం సంక్షేమానికి అండగా సీఎం చంద్రబాబు

**- ఇమామ్, మౌజన్‌లకు 90 కోట్లు, ఇతర పథకాలకు భారీ నిధులు**
**- మైనార్టీ సబ్ ప్లాన్‌కు 2,512 కోట్లు కేటాయింపు**
**- పీఎం జన్ వికాస్ పథకం ద్వారా 560 కోట్లు**
**- కూటమి ప్రభుత్తానికి షేక్. జానీ బేగం ధన్యవాదాలు**

**గుంటూరు, నవంబర్ 13(ఎల్లో సింగం):**



ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జానీ బేగం అన్నారు.మైనార్టీ వర్గాలకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారు.18 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ముస్లింలు సంక్షేమంతో పాటు,అభివృద్ధి ఫలాలను అందుకున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 వేల మంది ఇమామ్,మౌజన్ లకు రూ.90 కోట్లు రూ.45 కోట్లు ఇమామ్, మౌజమ్ లకు అందజేశారని ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఏపీజే అబ్దుల్ కలాం ఓవర్సీస్ పథకానికి రూ.20 కోట్లు విడుదల చేసి,ఉర్దూ అకాడమికి రూ.10.8కోట్లు కెటాఇంచి బడ్జెట్ లో రూ.5,434 కోట్లు ఒక్క ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని మైనార్టీ సబ్ ప్లాన్ కు రూ.2,512 కోట్లు ఇచ్చి వారి అభివృద్ధికి బాటలు వెస్తూ పీఎం జన్ వికాస్ పథకం ద్వారా రూ.560 కోట్లు,ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి,ఆర్థిక భరోసాకు 173.57 కోట్లు కేటాయించింది. ఎన్నికల్లో మైనార్టీలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మసీదులు, స్మశానాలకు,షాదీ ఖానాల కమ్యూనిటీ నిర్మాణానికి రూ.2.90 కోట్లు నిధులు విడుదల చేశారని మైనార్టీ పథకాల అమలుకు రూ.104 కోట్లు నేషనల్ మైనార్టీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ క్రింద రూ.300 కోట్లు రుణాలు ఇస్తూ విజయవాడ సమీపంలో హజ్ భవన్,కడపలో హజ్ హౌస్ పూర్తికి చర్యలు నెల్లూరులో బారా షాహీద్ రొట్టెల పండుగ నిర్వహణకు కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతుల కోసం ఖర్చు చేసిందని అన్నారు.అధికారంలో ఉండగానే ఇమామ్ మౌజమ్ లకు గౌరవ వేతనం నిలిపివేసిన జగన్ మసీదుల నిర్వహణను గాలికొదిలేశారు.విజయవాడలో ఏపీ స్టేట్ హజ్ భవన్,కడప హజ్ హౌస్ నిర్మాణాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా నిలిపివేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో 60 వేల ఎకరాల్లో ఉన్న వక్స్ భూముల్లో 32 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి.దుల్హన్ పథకం కింద పెళ్లి కానుకలను రూ. లక్షకు పెంచుతానని ప్రకటించి ఒక్కరికి కూడా ఇవ్వలేదు.హజ్ యాత్రకు ఆర్థిక సాయం చేస్తానని మోసం చేశాడు,మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించాడు. రంజాన్ తోఫా,దుకాన్ మకాన్, విదేశీ విద్యాధరణ,దుల్హన్ వంటి 10 పథకాలను జగన్ రద్దు చేశారు.మసీదుల మరమ్మత్తులు, రంజాన్ మాసంలో నిధులు ఇవ్వలేదు.ఉర్దూ భాషాభివృద్ధిని పట్టించుకోలేదు.గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో 50 మందికిపైగా ముస్లింలపై దాడులు జరిగాయి.8 మందిని హత్య చేశారు. ముస్లింలకు ఆత్మరక్షణకు కూడా వైసీపీ హయాంలో కరువైందని గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం అన్నారు.

## కోట్ల రూపాయల.. ప్రభుత్వ స్థలం కబ్జా..!




**- సర్వే నెంబర్ తారు మారు**
**- తెర వెనుక బడ్డ బాబులు..?**

**పార్వతీపురం, నవంబర్ 13(ఎల్లో సింగం):**

పార్వతీపురం జిల్లా కేంద్రంలోని పట్టణంలో, కోట్లాది రూపాయల విలువ ఉన్న ప్రభుత్వ స్థలం మాయమవుతున్న ఘటన తేలింది. ఆ స్థలంలో భవిష్యత్తులో పెద్ద షాపింగ్ మాల్ నిర్మాణం జరుగనుందని వార్తలు ఉన్నాయి. ఇటీవల, తప్పుడు సర్వే నెంబర్ ఇచ్చి ఒక వ్యక్తికి ఈ స్థలాన్ని అధికారులు అప్పచెప్పినట్టు సమాచారం. ఆ వ్యక్తి, రాబోయే రోజుల్లో ఇబ్బందులు రాకుండా ఉండటానికి, విశాఖపట్నానికి చెందిన ఒక బడా వ్యాపారవేత్తకు ఈ స్థలాన్ని కోట్లల్లో అమ్మాడు. స్థానికుల సమాచారం ప్రకారం, ఈ వ్యవహారంలో "బాబా" అని పిలవబడే ఒక వ్యాపారవేత్త కూడా పాలుపంచుకున్నాడని వినిపిస్తోంది. ప్రజలకు సమస్య ఏమిటంటే, నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ఒక గజం స్థలం దొరకాలంటే కూడా, అధికారులు జాగ్రత్త లేకుండా ఆ స్థలాలను మాయ చేస్తుండటం. ఇదే కారణంగా పట్టణ పౌరులలో ప్రభుత్వాలపై నమ్మకం తగ్గింది. ఇప్పటికే పార్వతీపురం పట్టణంలో అనేక చెరువులు, ఇతర ప్రభుత్వ స్థలాలు అక్రమంగా ఆక్రమించబడ్డాయి. ప్రజలు గతంలో చెరువుల ఆక్రమణలపై ప్రశ్నించిన తెలుగు దేశం, జనసేన, భాజపా నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థంకాలేదు. వైకాపా నాయకుల ప్రతిస్పందనకూడా లేనందుకు స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. ఈ పరిస్థితిలో, పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఈ కేసును గమనించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌరులు కోరుతున్నారు.

## మైనారిటీ సంక్షేమానికి 203 కోట్ల నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

**- టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్..**

**అమరావతి, నవంబర్ 13(ఎల్లో సింగం):**



ప్రజా సంక్షేమము,ప్రజా అభివృద్ధి పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తు మైనారిటీ సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అబ్దుల్ అజీమ్ అన్నారు. మైనారిటీ సంక్షేమం కోసం 203 కోట్ల నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అజీమ్ ఎన్నికల్లో మైనార్టీలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మసీదులు, స్మశానాలకు, షాదీ ఖానాల కమ్యూనిటీ నిర్మాణానికి రూ.2.90 కోట్లు నిధులు విడుదల చేశారని రుణాలు ఇస్తూ విజయవాడ సమీపంలో హజ్ భవన్,కడపలో హజ్ హౌస్ పూర్తికి చర్యలు తీసు కొంటున్నారని తెలిపారు. అధికారంలో ఉండగానే ఇమామ్ మౌజమ్ లకు గౌరవ వేతనం నిలిపివేసిన జగన్ మసీదుల నిర్వహణను గాలికొదిలేశారు. విజయవాడలో ఏపీ స్టేట్ హజ్ భవన్,కడప హజ్ హౌస్ నిర్మాణాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా నిలిపివేశారని గుర్తు చేశారు అజీమ్.వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఉన్న వక్స్ భూముల్లో 32 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి.దుల్హన్ పథకం కింద పెళ్లి కానుకలను రూ. లక్షకు పెంచుతానని ప్రకటించి ఒక్కరికి కూడా ఇవ్వలేదు.హజ్ యాత్రకు ఆర్థిక సాయం చేస్తానని మోసం చేశాడు,మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారు.రంజాన్ తోఫా,దుకాన్ మకాన్,విదేశీ విద్యాధరణ,దుల్హన్ వంటి 10 పథకాలను జగన్ రద్దు చేశారు.మసీదుల మరమ్మత్తులు, రంజాన్ మాసంలో నిధులు ఇవ్వలేదు.ఉర్దూ భాషాభివృద్ధిని పట్టించుకోలేదు.గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో ముస్లింలపై దాడులు జరిగాయి.వైసీపీ నాయకులు చేస్తున్న ఫేక్ ప్రచారాలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు నమ్మరని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ అన్నారు.

# కార్యకర్తలే టీడీపీకి బలమైన పునాదులు- అసలైన వారసులు

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
తెలుగుదేశం పార్టీకి బలమైన పునాదులు కార్యకర్తలేనని, రాబోయే తరాలకి కూడా నిజమైన వారసులు వారేనని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహిం చిన పార్వతీపురం అర్బన్, రూరల్ బూత్, క్లస్టర్ నాయకుల ప్రమాణ స్వీకారం కార్యక్ర మంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర నియమితులైన కార్యకర్తల చేత ప్రతిజ్ఞ చే యించారు.అనంతరం ఆయన మాట్లాడు తూ దేశంలోని ఏ పార్టీకే లేని బలమైన కార్య కర్తల వ్యవస్థ టీడీపీకి ఉందని అని అన్నా రు.వ్యవస్థాపకులు నందమూరి తారక రా మారావు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు నాయకత్వంలో పార్టీ బలమైన శక్తిగా రూపుదిద్దుకొందని అన్నారు.కాలానుగుణం గా దేశకాల వ్యవస్థలను బట్టి మార్పులు చేసుకుంటూ ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఆధునిక కాలంలో యువతకు ప్రోత్సాహాన్ని ఇస్తూ ఎన్నడూ లేని విధంగా వారికి పదవులు ఇవ్వడమే కాకుండా, సీనియర్లను గౌరవి స్తూ వారి సేవలను పార్టీకి వినియోగించు కుంటూ దూసుకుపోతుందన్నారు.యువ నాయకుడు నారా లోకేష్ ధార్మానికత తోడై దేశంలోనే పార్టీని అగ్ర ప్రధానంగా నిలిపార ని.ఒకప్పటి పార్టీ వేరు ప్రస్తుతం యువనా యకుడు ఆలోచనలతో ముందుకు వెళు తున్న పార్టీ వేరు అని, ఇక్కడ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సరై న గౌరవం ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నా రని, కనుక కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అంకి తభావంతో పనిచేసి రాబోయే 20 సంవత్స రాలు అధికారంలో కొనసాగేలా కృషి చేయా లని, అందుకు అన్ని రకాల సహాయ సహకారాలు పార్టీ నుండి అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బోను చంద్రమౌళి, గురజాన చంద్రమౌళి, గుండ్రెడ్డి రవికుమార్ తో పాటుగా నియోజకవర్గ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# నందలూరు రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి

## రాచూరి మురళి భేటీ

**నందలూరు, :(ఎల్లో సింగం ప్రతినిధి)**
సికింద్రాబాద్ రైల్వే నిలయంలో అన్నమయ్య జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ సూచనల మేరకు నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఏ. శ్రీధర్మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంలో రాచూరి మురళి నందలూరు రైల్వే స్టేషన్‌కు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను చర్చించారు.ముఖ్యంగా వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మరియు చెన్నై%-%ముంబై ట్రైన్‌లను నందలూరులో నిలుపుదల చేయవలసినదిగా కోరడమైనది.అలాగే నందలూరు రైల్వే స్టేషన్ సమీపంలో చెయ్యేరు నది ఉండటం వలన అక్కడ శుభ్రమైన నీరు అన్ని కాలాల్లో లభ్యమవుతోందని, అందువలన ట్రైన్లకు వాటరింగ్ సదుపాయం నందలూరులో ఏర్పాటు చేయాలని కోరారు.రైల్వేకు చెందిన వందల ఎకరాల స్థలం నిరుపయోగంగా ఉందని,ఆ భూమిని రైల్ ల్యాండ్ డెవలప్మెంట్ అథారిటీ(ఆర్ ఎల్,డి,ఏ) పద్ధతిలో అభివృద్ధి చేయాలని సూచించారు.అలాగే రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థులు,వృద్ధులు మరియు మండల ప్రజలు హైదరాబాద్, చెన్నై వైపు రైలు మార్గంలో ప్రయాణించేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి,శబరి యాత్రికుల కోసం నందలూరులో ప్రత్యేక ట్రైన్ స్టాపేజీ ఇవ్వాలని కూడా అభ్యర్థించారు.దీనికి స్పందించిన చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీధర్త్వరలోనే ట్రైన్ స్టాపేజీలపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని,శబరి స్పెషల్ ట్రైన్‌ల రెండవ విడత స్టాపేజీల జాబితాలో నందలూరు పేరు తప్పక పొందుపరుస్తామని హామీ ఇచ్చారు.మిగిలిన రైల్వే అభివృద్ధి అంశాలు కూడా అత్యున్నత అధికారుల సమగ్ర కమిటీ సమావేశంలో పరిగణలోకి తీసుకుంటామని ఆయన తెలిపారు.



# మద్దువలస లోఎన్ సి డి 4.0 సర్వే



**రాజాం ఎల్లో సింగం వంగర**
మద్దువలస గ్రామపంచాయతీలో గురువారం ఎమ్. ఎల్ హెచ్ పి రెడ్డి మౌనిక గ్రామంలో ఎన్ సి డి 4.0 సర్వేను గురువారం నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా గ్రామంలో బీపీ షుగర్ వంటి తనిఖీ నిర్వహించారు. అలాగే ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ పై ప్రజలకుఅవగాహన కల్పించారు

# పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన

## డిప్యూటీ డిఈఓ.. కె.వెంకటరమణమూర్తి

**రాజాం వంగరఎల్లో.సింగం**
.2026 మార్చి నెలలో జరగనున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను చీపురుపల్లి డిప్యూటీ డిఈఓ కే రమణమూర్తి గురువారం వంగర మండలంలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఎం సీతారాంపురం, వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల తో పాటు మద్దువలసలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలను పరిశీలించారు. ఈ పరీక్ష కేంద్రాల్లోనీ మౌలిక వసతులు, తరగతికి గదులను క్షుణంగా పరిశీలించారు. అనంతరం ఆ పాఠశాల్లో జరుగుతున్న ఎస్ఏ..1 పరీక్ష లను డిప్యూటీ డి ఈ ఓ రమణమూర్తి పరిశీలించారు.. ఆయన వెంట విజయనగరం జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డి సి ఈ బి) సెక్రటరీ కే సన్యాసిరాజు, గ్రేడ్..2 హెచ్.ఎం ల అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వి .నారాయణరావు, వంగర మండల విద్యాశాఖ అధికారి..2 మీసాల. కూర్మి నాయుడు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.










**విజయనగరం ఎల్లో సింగం న్యూస్**
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు విజయనగరం నియోజకవర్గానికి సంబంధించి నూతనంగా నియమించిన తెలుగుదేశం పార్టీ మండల/పట్టణ, గ్రామ / వార్డు కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ ల ప్రమాణస్వీకార కార్యక్రమం ఈరోజు విజయనగరం పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున , స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు హాజరైనారు. కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, తదుపరి సమావేశం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించి, మా తెలుగుతల్లికి గీతాలాపన చేయడం జరిగింది. అనంతరం వివిధ స్థాయిలలో నూతనంగా పార్టీ ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది మరియు సమావేశమునకు వచ్చిన పార్టీ శ్రేణులు అందరికి హ్యాండ్ బుక్స్ మరియు పెన్నులను అందజేశారు. అదేవిధంగా కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది.

# గన్నవరంలో నియోజకవర్గస్థాయి ప్రజాదర్బార్

**గన్నవరం, ఎల్లో సింగం**
గన్నవరం నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు గన్నవరం ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని, తనతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు.



YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in